ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126

Reg. H. 309

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
డిస్ప్లే 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 8-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 వెలలకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } సెం.మీ. 4-00 (సర్ చార్జి అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111886

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ * ఫోన్: 72247 - గ్రామ్స్: TEXMOTOR
నకిలీలనుచూసి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 4-3-129 హాత్కీ మార్కెట్ సికింద్రాబాద్ 3

సంపుటి 8 : సంచిక 139 * సికిందరాబాద్ 21.2.1968 బుధవారం * 6 పేజీలు : 12 పైసలు

బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెడుతూ ఉత్తర్వు

గవర్నర్ నివేదికపైనే నిర్ణయం గైకొన్నట్లు చవాన్ ప్రకటన

పార్టీల మార్పిడి, స్పీకర్ వైఖరి, అతివాద కమ్యూనిస్టుల ఎత్తుగడలే కారణమని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి టి ఐ, యు ఎన్ ఐ)

రాజ్యాంగం నిర్దేశించిన రీతిలో ప్రభుత్వం తన కర్తవ్యాలను నిర్వహించడం సాధ్యంకాదని తేలిన పలితంగా పశ్చిమ బెంగాల్‌లో నేటి నుండి రాష్ట్రపతి పాలన ప్రవేశపెడుతూ డాక్టర్ జాకిర్ హుసేన్ ఉత్తర్వు జారీ చేసారు.

డాక్టర్ పి.సి. ఘోష్ వాయకత్వాన నడ్డి మంత్రివర్గానికి మెజారిటీ ఉన్నదనికూడా గట్టిగా చెప్పేవీలు లేదని గవర్నర్ ధర్మవీర తెలిపినవిషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగంలోని 356వ అర్టికల్ ప్రకారం రాష్ట్రపతి జాకిర్ హుసేన్ ఆ ప్రకటన జారీచేసారు.

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ పరిస్థితి అస్థిరంగా ఉన్నదనీ అసెంబ్లీలో పార్టీల బలాబలాలు తారుమారవుతూ ఉన్నాయనీ, ఇదే పరిస్థితి ఇంకా కొనసాగేటు ఉన్నదనీ గవర్నర్ శ్రీ ధర్మవీర తమ నివేదికలో తెలిపిన దానిని కూడా రాష్ట్రపతి పరిశీలించి ఆ నిర్ణయం గైకొన్నారు.

ఘోష్ వాయకత్వానకల మంత్రివర్గం రాజీనామా చేసినట్లు కలకత్తాలో ప్రకటన వెలువడిన అనంతరం రాష్ట్రపతి ఉత్తర్వు జారీ అయినది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో ఇతర కేంద్ర వాయకులతో గతరాత్రి ఢిల్లీలో చర్చలు జరిపిన అనంతరం రాజీనామాకు ఘోష్ అంగీకరించారు. తనకు మెజారిటీ ఉన్నది. లేనిదీ అసెంబ్లీలోనే తేలాలనే తన వాదనకు కేంద్ర వాయకుల సమ్మతి పొందడానికి ఆయన అంతకుముందు శత విధాల యత్నించారు. కానీ ప్రయోజనం లేకపోయింది.

పార్టీ లమార్పిడి వివరీతం కావడం, అసెంబ్లీ పరిగానివిచేయకుండా స్పీకర్ నిరోధించడం, అతివాద కమ్యూనిస్టులు విచ్ఛిన్నకరమైన ఎత్తుగడలను అనుసరించడం" వల్ల కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం గైకొనవలసివచ్చినదని పార్లమెంటు ఉభయసభలకు రాష్ట్రపతి ప్రకటన అందజేస్తూ హోమ్‌మంత్రి శ్రీ చవాన్ చెప్పారు.

శ్రీ చవాన్ ప్రకటన ప్రకారం పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన నిరవధికంగా సాగేట్లు కనిపించినది

ఈ చర్య గైకొనాల్సిన ఇబ్బంది ముందే చెప్పడానికి వీలేదు. కాబట్టి రాష్ట్రపతి పక్ష పక్షులు ముఖ్యంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల పక్షులు శ్రీ చవాన్ ప్రకటనపట్ల హర్షం ప్రకటించారు.

అయితే "పశ్చిమ బెంగాల్‌లో చట్టబద్ధమైన పాలనకు, ప్రజాస్వామ్యానికి తావులేని పరిస్థితిని అతివాద కమ్యూనిస్టులు కల్పించారని శ్రీ చవాన్ ఆరోపించినప్పుడు ఆ పార్టీ సభ్యులు మౌనం నిరసన ప్రకటించారు.

అసెంబ్లీ స్పీకర్ పై హోమ్ మంత్రి ఆరోపణ చేసినప్పుడు కూడా ప్రతిపక్ష సభ్యులు తీవ్రమైన ఆక్షేపణ తెలిపారు. ఎంతటి గొప్ప వారైనా ఎవరో ఒక వ్యక్తివల "పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థకు" భంగం వచ్చిందే ఊరుకోలేమని శ్రీ చవాన్ అన్నారు.

రాజ్యాంగ లోని 356వ అర్టికల్ ప్రకారం అనెట్టిని కాకాత్మకంగా రద్దుచేసి, స్పీకర్ ను తొలగించడానికి వీలుగా నిబంధనలను మార్చే అవకాశం ఉన్నదనే విషయాన్ని కూడా శ్రీ చవాన్ ప్రస్తావించారు. అయితే ఆ విధంగా చేసినా సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడే అవకాశం కనిపించలేదు. కాబట్టి కేంద్ర ఆ చర్య గైకొనలేదని అయన చెప్పారు.

మధ్యావధి ఎన్నికలు ఎప్పుడు జరుపుకోవాలనిరాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ పదవి నుండి శ్రీ ధర్మవీరను తొలగించాలని కూడా అయనకోరారు.

రాష్ట్రపతి ప్రకటనపై చర్చ జరిగినప్పుడు వాటిని ప్రస్తావించవచ్చని చెపుతూ శ్రీ చవాన్ ఆ ప్రశ్నలకు సమాధానం ఇవ్వనిరాకరించారు.

ప్యాతత్కాల్ లభించిన అనంతరం పశ్చిమబెంగాల్ లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన సంఘటనలపై ఫిబ్రవరి 16వ తేదీన గవర్నర్ సంపిన నివేదికలోని అంశాలను పార్లమెంటుకు తొలిసారిగా నేడు తెలిపారు.

స్పీకర్ తన పక్షపాత వైఖరికి కట్టుబడి ఉన్నంతకాలము పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని సమావేశ పరచడం అసాధ్యమని గవర్నర్ తమ నివేదికలో తెలిపారు. ఘోష్ మంత్రి వర్గానికి మెజారిటీ ఉన్నదా లేదో కూడా సందేహమేనని రెండుపేజీ పత్రాలతో కూడినఅనివేదికలో అయన పేర్కొన్నారు.

పి.సి. ఘోష్ మంత్రివర్గం పదవీచ్యుతి

(మిగతా 4వ పేజీలో)

మౌలానా, హీరేన్‌లను మందలించే తీర్మానంపై వోటింగ్ వాయిదా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 (యు ఎన్ ఐ)

పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి జాకిర్ హుసేన్ ప్రసంగిస్తున్నప్పుడు అడ్డుతగిలిన దుకు, ఆయన పట్ల అగౌరవం ప్రదర్శించినందుకు మితవాద కమ్యూనిస్టు సభ్యులు మౌలానా ఇషాక్ సంభాలి శ్రీ హీరేన్ ముఖర్జీలను మందలించాలని కోరే తీర్మానంపై వోటింగును లోక్‌సభ నేడు వాయిదా వేసినది.

సభ చర్య గైకొనడానికి ముందు మౌలానా సంభాలి చెప్పదలచుకొన్న మాటలను వినడానికి వీలుగా వోటింగ్ వాయిదా వేయాలని స్పీకర్ సూచించారు మౌలానా సభలో లేరు.

ఈ తీర్మానం వోటీనును సభ్యులకి వారం రోజులు ముందుగానే అందజేయడం జరిగినదని, వాయిదాను ప్రతిపక్ష సభ్యులు తిరిగి చర్చ ప్రారంభించడానికి ఉపయోగించు కోవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

మౌలానా సమాధానం వినదంతప్పు ఈ తీర్మానంపై ఇక చర్చ జరగడానికి వీలులేదని స్పీకర్ చెప్పారు.

దేశంలో సరకులకు గిరాకీ తగ్గించడం ప్రభుత్వ లక్ష్యంకాదు

పి. ఎల్. 480 దిగుమతులపై ఉపప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి. టి. ఐ)

పి.ఎల్. 480 దిగుమతులకు కారణం దేశంలోని సరకులకు గిరాకీ పడిపోయే టట్టు చేయడం గాని, బడ్జెట్ అవసరాలు గాని కాదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో స్పష్టం చేసారు.

పి. ఎల్. 480 దిగుమతులు కొనసాగించడం ఎంతవరకు వాంఛనీయం అన్న విషయమై శ్రీ హెచ్. పి. మాథూర్, శ్రీ భూపేష్‌గుప్త శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నలు వేసారు.

పి. ఎల్. 480 నిధులవల్ల ప్రదవ్యోల్బణం సంభవిస్తున్నదని ప్రొఫెసర్ బి. ఆర్. షెనాయ్ వ్యక్తపరచిన అభిప్రాయంలో వాస్తవం చలేనని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ అన్నారు.

తనకు తెలిసినంతమట్టుకు గత జనరల్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీకి పి. ఎల్. 480 నిధులు లభించ లేదని శ్రీ దేశాయ్ అన్నారు.

కచ్ పై మొత్తంమీద మనవాదమే నెగ్గినట్లు ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (యు ఎన్ ఐ)

కచ్ సింధ్ సరిహద్దులోని కొన్ని రంగాలలో కొన్ని సర్దుబాటు మినహా మన వాదాలలో అత్యధిక భాగాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్ అంగీకరించిందని ప్రధాని ఇందిరాగాంధీ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

జెనీవాలోని మన రాయబార ప్రతినిధి నుండి అ దిన సమాచారం పాత్రికేయులకు తాము ఈ ప్రకటన చేస్తున్నట్టు ప్రధాని ప్రకటించారు.

ట్రిబ్యునల్ తీర్పు పూర్తి పాఠం రాగానే దానిని పరిశీలించి ఆతరువాత సమగ్రమైన ప్రకటన చేయగలనని పార్లమెంటు ఉభయ సభలలో ప్రధాని హామీ ఇచ్చారు.

ప్రధాని ఈ ప్రకటన చేయకుండా నిరోధించాలని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల వారు మొండిపట్టుదలతోయత్నించారు. ఈ దశలో ప్రభుత్వ ప్రకటన వల్ల సమస్య "క్లిష్టం" కాగలదని ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ఇ తకు ముందే సమర్పించామని వారు వివరించారు. ఈ అభ్యంతరాలనుస్పీకర్ తోసిపుచ్చారు.

అవిశ్వాస తీర్మానంపై వెంటనే చర్చ జరపడానికైనా ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నదని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ చెప్పినప్పటికీ అందరితోటీ సంప్రతించిన అనంతరం సమయం నిర్ణయిస్తానని స్పీకర్ తెలిపారు.

ట్రిబ్యునల్ తీర్పు పూర్తి పాఠం ఇంకా రాలేదని ఇప్పుడే దానినిగురించి మాట్లాడజాలరాదని ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ సూచించిన మీదట కూడా రాజ్య భలో కొంత సేపు చర్చ జరిగింది. అతరువాతనే ప్రధాని ప్రకటన పాఠాన్ని సభ్యులకు చదివివినిపించారు.

వివాదగ్రస్తమైన ప్రాంతంలో పదోవంతు భూభాగాన్ని పాకిస్తానుకు దత్తం చేయాలనేది ట్రిబ్యునల్‌లోని మెజారిటి సభ్యుల నిర్ణయమేనని "మెజారిటి నిర్ణయానుసారంక చేస్తామని 1965 లో కుదుర్చుకున్న ఒప్పందంలో లేదు కాబట్టి మనం అతిక్రమ అనుట వరచపలిసిన పని లేదని శ్రీయుతులు రాజ్ బహదూర్ యస్. ఎస్. సి), సుందర్ సింగ్ భండారి (జ. సం), చిత్రాబాసు (పార్వర్డ్ బ్లాకు) రాజ్యసభలో వాది చారు

కిళ్ళ్ల క్రితాల సమయ లో కచ్ ప్రాంత సమస్యను ప్రస్తావించడానికి యత్నించిన సభ్యులు శ్రీ రాజ్ బహదూర్ యస్. ఎస్. సి), సుందర్ సింగ్ భండారి (జ. సం). చిత్రాబాసు(పార్వర్డ్ బ్లాకు) రాజ్యసభలో వాది చారు

కిళ్ళ్ల క్రితాల సమయ లో కచ్ ప్రాంత సమస్యను ప్రస్తావించడానికి యత్నించిన సభ్యులు శ్రీ రాజ్ బహదూర్ యస్. ఎస్. సి). సుందర్ సింగ్ భండారి (జ. సం). చిత్రాబాసు(పార్వర్డ్ బ్లాకు) రాజ్యసభలో వాది చారు

కిళ్ళ్ల క్రితాల సమయ లో కచ్ ప్రాంత సమస్యను ప్రస్తావించడానికి యత్నించిన సభ్యులు శ్రీ రాజ్ బహదూర్ యస్. ఎస్. సి). సుందర్ సింగ్ భండారి (జ. సం). చిత్రాబాసు(పార్వర్డ్ బ్లాకు) రాజ్యసభలో వాది చారు

ట్రిబ్యునల్ తీర్పు పూర్తి పాఠంపై పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి. టి. ఐ)

కచ్ వివాదంపై ట్రిబ్యునల్ తీర్పు పూర్తి పాఠం నేడు ప్రభుత్వానికి అందినది.

భారత ప్రతినిధి డాక్టర్ కె. కృష్ణారావు నేటి మధ్యాహ్నం జెనీవానుండి రాగానే ప్రధానితో సమావేశమై తీర్పు పతిని అందజేసారు.

వి దేశ వ్యవహారాలమంత్రిత్వ శాఖాధికారులు. న్యాయ శాఖాధికారులు దానిని పరిశీలిస్తున్నారు. కొద్దిరోజులలో ప్రభుత్వం తుది నిర్ణయం గైకొనవచ్చని భావిస్తున్నారు.

వివాదగ్రస్తమైన ప్రాంతంలో 9-48 శాతం భూభాగం అంటే 317 చదరపు మైళ్ళ పేర సూత్రమే పాకిస్తానుకు దత్తమవుతుందని భావిస్తున్నారు.

త్వరలో సమావేశం

ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమకు చెందవలసిన భూభాగం నుండి మూడు కిలోమీటర్లు ఇండియా నిష్క్రమించాలని ట్రిబ్యునల్‌లోని పాకిస్తాన్ ప్రతినిధి నేడు లాహోర్‌లో వ్యతిరేకించినట్టు రేడియో తెలిపింది.

ఆ తీర్పు ప్రకారం పరిపాలన సౌకర్యం కొరకు రూపొందించుకొనే నిమిత్తం ఇరుదేశాల అధికారులు ఒక పక్షం రోజులలో ఢిల్లీలో సమావేశం కావాలనీ దానికి పాకిస్తాన్ అంగీకరించినదని ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20

కేంద్రమంత్రి మండలిపట్ల అవిశ్వాస ప్రకటనకై ప్రతిపక్షాలు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని లోక్‌సభ చర్చకు స్వీకరించింది.

శ్రీయుతులు బాల్ రాజ్ మధోక్, శ్రీ చందర్ గోయల్ (జన సంఘం) ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ఈ విధంగా ఉన్నది. మంత్రి వర్గం పట్ల విశ్వాసరాహిత్యాన్ని సభ ప్రకటిస్తున్నది. తీర్మానాన్ని సమర్థిస్తున్నట్టు 50 మంది సభ్యులు లేచినిలబడినారు తీర్మానం ప్రతిపాదనకు స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అనుమతించారు.

తీర్మానంపై చర్చ లేదీ తదుపరి ప్రకటిస్తారు.

తీర్మానాన్ని మేము సమర్థిస్తున్నామనీ అయితే మేము కచ్ పై అంతర్జాతీయ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సవాలు చేయడం లేదనీ స్వతంత్ర పార్టీ నాయకుడు తనకు తెలపినట్టు స్పీకర్ ప్రకటించారు.

ప్రభుత్వ విధానాలపై లచ్చన్న విమర్శ

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో చర్చ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

బడ్జెట్‌పై అసెంబ్లీ లో నేడు ప్రారంభమైన సాధారణ చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిశితంగా విమర్శించారు

గౌతులచ్చన్న ఇంకా ఇలా అన్నారు.

"ఎంత వ్యాయమైన కొరికైనా, ఆందోళన అణచడి చేయనిదే ప్రభుత్వం వినదన్న నిశ్చయానికి ప్రజలు రావలసి వచ్చింది. ప్రభుత్వ విధానాలు, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిని పెట్టడం ఇందుకు కారణాలు. హైస్కూలు విద్యార్థులు ఫీజు విషయమై చేసిన ఆందోళన హిందీ విషయమై విద్యార్థుల అణచడి ఇందుకు ఉదాహరణలు. విద్యార్థులను ఇతర్లను నిందించి చేముందు ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి.

"ఆ తీర్మానతలను ప్రభుత్వంఆపాదవలసిందే కాని ఆ తీర్మానతలు భగంకావడానికి కారణాలేమిటో పరిశీలించాలి. ప్రభుత్వం తన విధానాన్ని పైఖరిని మార్చుకోవాలి.

"లేకులనలే ఉన్నాయనుకుందాం. పేరస్సులుగా పోలీసులు తమ నివేదికలో పేర్కొన్నవారిని మంత్రి పిద్దారెడ్డి ప్రత్యేకంగా పిలిపించుకొని పరిశీలించడమే కాక అందకు బాధ్యులైన పోలీసు ఉద్యోగులను టూన్ ఫోర్ చేయించారట. అలాగే ఉద్యోగులు నిత్యజీవనందర్శనలోను జరిగింది. ఇంతకు తతలను సరిచేసి మార్గదర్శి చేయాలి.

భూమిశిస్తును ఏదోవిధంగా సమూలు చేయమని నోటీసు ఇవ్వకపోయినా ఇచ్చినట్టు రికార్డు సృష్టించమని కలెక్టరుకు ప్రభుత్వం చెప్పలేదా! చటాన్ని గౌరవించే పద్ధతిఇదా? మీ ప్రవర్తనే ఇలా ఉంటే ప్రజలు చట్టాలను పాటించడం లేదని ఆలోచించడంలో అర్థం ఏమిటి?

"ఈరాష్ట్ర తతలు భంగమై చట్టం పట్ల తిరస్కరిస్తున్నదంటే అధికారులలోనున్నవారు చట్టాలను తమ కమకూలంగా వినియోగించుకోవడం అతిక్రమించడం మూలంగానే ప్రభుత్వంలోనున్నవారి ప్రవర్తన మారినప్పుడు చట్టంపట్ల ప్రజల పైఖరికూడా మారుతుంది"

ఆర్థిక పరిస్థితి

"పన్నుల్ము అమలుచేయవలసిన డబ్బు లేదనడం అలవాటై పోయింది. ఇ్యాకులో డబ్బు లేకుండానే చెక్కులను ప్రభుత్వం జారీచేసింది. ప్రైవేటు వ్యక్తి ఎవరైనా ఇలాచేస్తే ఇది సెక్షన్ 420 క్రింద నేరమవుతుంది."

"1957-58లో తలపరి ఆదాయం 60 రూపాయలు కాని తలపరి పన్ను భారం 14 రూపాయలు ఈవాడు తలపరి ఆదాయం 100 రూపాయలకు పెరిగినమాట నిజమే కాని ఆదాయం 6రెట్ల రూపాయలకు పెరిగింది ఇది మనం సాధించిన అర్థిక ప్రగతి!

"ప్రజలకు కనీస సౌకర్యాలు కలిగించలేని స్థితిలోకూడా హైదరాబాదు నగర కార్పొరేషన్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో నగరాలంకరణకు12 లక్షలు రూపాయలు వినియోగించింది. ప్రభుత్వ మే ఆహ్వాన సంఘంగా వ్యవహరించింది."

ముఖ్యమంత్రి: పదో నిస్సత్తువు చెబితే ప్రయోజనం లేదు. కాంగ్రెస్ మహాసభకు ప్రభుత్వం ఖర్చు ఏమీ జరగలేదు. విద్యుత్తువగైరా వాడుకున్నా, బిల్లులు పూర్తిగా చెల్లించబడినవి.

లచ్చన్న: మొదటినుండి సమాధానం చెప్పడం మాత్రం నిజంగా కాదు. ప్రభుత్వోద్యోగులు ఇంజనీరు మీ మహాసభ ఏర్పాట్లలో పాల్గొనలేదా? వారికేవేతనాలు ఇచ్చారు: కాంట్రాక్టర్లు ఎందరు బాధ్యతలు వేసుకొని పనిచేశారు. ఎందుకు చేశారు!

ముఖ్యమంత్రి: ఆవేశంతో గాలి మాటలు చెబితే ప్రయోజనంలేదు స్పష్టంగా నిర్దిష్టంగా ప్రశ్నలు వేస్తే సమాధానం చెప్పవచ్చును. ప్రభుత్వధనం వృథాగా ఖర్చు కాలేదు.

లచ్చన్న: మాదగ్గర ఆధారాలు లేకపోవచ్చును. కాని ప్రజలో ఉన్న అభిప్రాయం వారి భావనలను మీద్వష్టికి తీసుకురావలసిన బాధ్యత మీది. పోటీకి సమాధానం చెప్పవలసిన బాధ్యతమీది మీకుర్చీ మాలలు వేసినవారే మిమ్మల్ని దూషిస్తున్నారు.

"మేము కాంగ్రెస్ మహాసభలో పాల్గొన్నాము. కాని ఇలాంటి మనోభావ ఎక్కడా చూడలేదు. ప్రజల బాధలు అధిక ధరలు. నిరుద్యోగం లాంటి సమస్యలను వదిలేసి కాంగ్రెసేతర ప్రభుత్వాలను పడగొట్టాలని తీర్మానించడం"...

ముఖ్యమంత్రి: అమాట తీర్మానంలో ఎక్కడుంది? కాంగ్రెసేతర ప్రభుత్వాలు పడిపోతున్నాయంటే వాటికి వాటిలోని

(మిగతా 4వ పేజీలో)

కౌన్సిల్ సమావేశం నుండి ఉపాధ్యాయ ప్రతినిధుల వాకౌట్

కరువుభత్యం సమస్యపై ప్రభుత్వ పైఖరిపట్ల తీవ్ర నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం సమస్యపై నేడు రాష్ట్ర శాసన మండలిలో ఉపాధ్యాయుల ప్రతినిధులైన ఆరుగురు సభ్యులు వాకౌట్ చేయడంతోసభలో కలోల వాతావరణం ఏర్పడినది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచారి నాయకత్వానఈవాకౌట్ జరిగినది. అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయనకు తీవ్రవాదోపవాదాలు జరిగాయి. ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వోద్యోగులలో అసంతృప్తిని, ఆందోళనను రెచ్చగొట్టడానికి బయటి శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించడంతో కల్లోలం చెలరేగినది.

ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు ఇద్దరూ కోపోద్రేకులై మాట్లాడారు. తత్ఫలితంగా సభలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడినది.

కేంద్రప్రభుత్వోద్యోగులకరువుభత్యం రేటును సవరిస్తూ 1967 జనవరి 1వ తేదీన ప్రకటించి జారీచేసిన ఉత్తరువు [illegible] అడిగారు. [illegible] దృష్టిలో పెట్టుకొని ఈ చర్య తీసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగుపడినప్పుడల్లా కరువుభత్యం రేటు హెచ్చిస్తూనే ఉన్నామని ఆయన చెప్పారు.

దీనిపై సభ్యులు అనేక అనుబంధ ప్రశ్నలు కురిపించారు. శ్రీ రాఘవాచారి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగుల ఎధ్యచర్చలు విఫలం చేయడానికి ఎటువంటి శక్తులు ప్రయత్నించాయని ముఖ్యమంత్రి అన్నారు.

ఉద్యోగుల "నాయకులను గురించి ముఖ్యమంత్రి ఈ విధంగా వ్యాఖ్యానించడాన్ని శ్రీ రాఘవాచారి మరికొందరు ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపించారు. ఇది "చాలా తీవ్రమైన వ్యాఖ్య" అని ఒక సభ్యుడన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు "బాధ్యతారహితమైన"వని వాటిని ఆయన ఉపసంహరించుకోవాలని శ్రీ రాఘవాచారి అన్నారు.

ఈ అంశంతో ముఖ్యమంత్రి కోపోద్రేకుడై, బాధ్యతారహిత అన్న పదాన్ని ఉపసంహరించుకోవాలని, బయటికి కులేవో తనకు తెలుసునని, ప్రభుత్వాన్ని స్తంభింప జేయడంకోసం అని ఉద్యోగులలో అసంతృప్తిని అందోళనను పేరేపిస్తున్నాయని అన్నారు.

ఎన్నడూ పరిష్కారం కావడం ఈ శక్తులకు ఇష్టం లేదు ఈ శక్తులు బాధ్యతారహితమైన [illegible] ద్వారా [illegible]

(మిగతా 4వ పేజీలో)

ప్రతిష్ట నాయకులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి. టి. ఐ)

కచ్ ట్రిబ్యునల్ నిష్పక్ష పార్టీ మెంటరీ వ్యవహారాలలో ప్రధాని నేడు చర్చలు నేడు కొనసాగించారు.

తమకు పార్టీల నాయకులతో విడివిగా చర్చలు జరపడమే కాక గుజరాతుకు చెందిన సభ్యులతోటూడా ఆమె సమావేశమైనారు. ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్‌కూడా ఆదర్శలలో పాల్గొన్నారు.

ఇ తకుముందు పత్రికా మహాచారాన్ని ఆధారం చేసుకొని ఆ తీర్పు గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉప ప్రధాని మొరార్జీ దేశాయ్ వారికి వివరించారు.

ఎస్. ఎస్. పి. నాయకుడు రామ్ మనోహర్ లోహియా ప్రధానితో సమావేశం కావడానికి నిరాకరించారు.

ఏకాలి ప్రాయ పాలనకు పేరుపొందిన ప్రతిపక్షాలలో నిష్పాక్షికంగా ఉన్న "తటస్థ"గా తమరైనదని ప్రధానికి వ్రాసిన లేఖలో శ్రీ లిమాయే అభిప్రాయం తెలిపారు.

ప్రతిపక్షాలతో ముందు చర్చించకుండా ఏ నిర్ణయాలు గైకొనడం ప్రభుత్వానికి అలవాటైనదనికూడా ఆయన విమర్శించారు.

ట్రిబ్యునల్ కు వెళ్ళడానికి తన పార్టీ వ్యతిరేకించినదని. ఇప్పుడు 1960 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని పాకిస్తానుకు ధారాదత్తం చేయడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన ప్రకటించారు.

"వాస్తవంగా ఈ చర్యవల్ల కొంత భూభాగాన్ని దేశం నుండి వేరు చేయడమే అవుతున్నది కాబట్టి అక్రమ కార్యకలాపాల నివారణచట్టం క్రింద అసలు మీ పార్టీయే చట్ట విరుద్ధమైనదని ప్రకటించాలి" అని కూడా [illegible] తమ లేఖలో పేర్కొన్నారు

అప్పీలుకు సూచన

కచ్ వివాదంలో ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకంగా అంతర్జాతీయన్యాయస్థానంలో కేసు దాఖలు చేయాలని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో శ్రీ ఎ. జి. కులకర్ణి సూచించారు.

దక్షిణ పాకిస్తాన్ భూభాగంకల "ఆ ప్రాంతంలో శాంతి మంత్రాలు" వెలకొనేట్టు చూడాలంటే ఆ ప్రాంతాన్ని కూడా పాకిస్తానుకు చెందిన ప్రాంతం గానే గుర్తించి, ప్రధానికి పత్రికా ట్రిబ్యునల్ తీర్పునకు వ్యాఖ్యానం చేసిన వ్యాఖ్యను ఆయన ఉదహరించారు.

దాదాపు పట్టి వ్యాయశాస్త్రజ్ఞులే కాక రాజకీయ తదితర అంశాలను కూడా దృష్టిలో పెట్టుకొనే తీర్పు చెప్పినట్టు చెర్మన్ అంగీకరించినట్టేనని శ్రీ కులకర్ణి అన్నారు.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ చర్చ ఇ తో పూర్తి కాలేదు.

ఈ విషయంలో ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరచవలసినదని సభ్యులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞప్తి చేసారు.

లంచం తీసుకున్నట్టు మొగల్ సరాయ్ రైల్వే పోర్టర్ ఒప్పుకోలు

వారణాసి, ఫిబ్రవరి 20 (యు.ఎన్.ఐ)

శ్రీ దేవదయాళ్ ఉపాధ్యాయ ఫిబ్రవరి 11వ తేదీన లంచ్ తీసుకుంటూ పట్టుకున్నారు. ప్రయాణం చేసిన రెండు పెట్టెలను మొగల్ సరాయ్ స్టేషన్‌లో అరగంట సేపు ఆపి ఉంచినందుకు తనకు 400 రూపాయలు ముట్టజెప్పినట్టు ఈ కేసును గురించి దర్యాప్తు చేస్తున్న కేంద్రప్రభుత్వ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సి.బి.ఐ. అక్కడ మొగల్ సరాయ్ స్టేషన్‌లోని ఒక రైల్వే పోర్టర్ చెప్పినట్టు తెలుస్తున్నది.

పంచాంగం

బుధవారం - ఫిబ్రవరి, 21

వ్యక్తిశ్రీ శాలివాహన శకము ప్రమాది సంవత్సర మాఘ కృష్ణ అష్టమి పాయంత్రం గం. 7-19 నిం॥ వరకు తదుపరి నవమి అమావాస్య రాత్రి గం. 11-28నిం॥ వరకు తర్వాత జ్యేష్ఠ వర్జ్యం రాత్రి (తెల్లవారుజామున) గం. 4 49 నిం॥ నుండి గం. 6-21 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము గృహవాస్తవ్యం. దుర్మార్గులకు కొత్తవ్యాపారములు, పారిశ్రమునకూ, కేదారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలవస్త్రకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ స్త్రీకుశలవస్త్రకూ శుభము కాదు.

ఆంధ్ర భూమి

బుధవారం, 21 ఫిబ్రవరి 68

విరుద్ధ ఫలితాలను కలిగించే రైల్వే బడ్జెట్

రైల్వేబడ్జెట్ కూడా వచ్చింది అనుకున్నటుగానే ప్రయాణీకుల చార్జీలు, సరుకుల రవాణారేట్లు పెంచారు. సీజన్ టిక్కట్లు ప్లాట్ ఫారం టిక్కట్ల ధరలుకూడా పెంచారు మూడవతరగతి రెండవతరగతి పడికిల రేట్లుకూడా ఒక్కొక్కరూపాయి చొప్పున పెంచారు. ఎయిర్ కండిషన్ తరగతి ప్రయాణచార్జీలను పది శాతం మేరకు పెంచారు.

చార్జీలను రేట్లను ఈవిధంగా పెంచడానికి కారణం 1968 69 సంవత్సరపు ఆదాయవ్యయ అంచనాలలో 27 కోట్ల తరుగు ఏర్పడటమే ఈ తరుగును భర్తీచేయడానికి 28 కోట్ల అదనపు ఆదాయాన్ని రాబటే ఉద్దేశ్యంతో ఈ హెచ్చింపులు చేశారు అంటే ప్రస్తుత అంచనాల ప్రకారం 1968_69 ఆర్థిక సంవత్సరాంతానికి రైల్వేబడ్జెట్‌లో ఒక కోటిరూపాయల వామమా తప్ప నికరపు మిగులు ఉంటుంది.

1968_69 సంవత్సరంలో రైల్వేల ఆదాయం 234 కోట్ల 5 లక్షల మేర ఉంటుందని రైల్వేమంత్రి పూనాచాగారు అంచనా వేశారు. అంటే ఇది వర్తమానసంవత్సరపు సవరించిన అంచనా కంటే 35 కోటు అధికం.

రైల్వేలకు అవసరమైన ఉక్కు, బొగ్గు మొదలగువాటి ధరలు పెరగటం, ఉద్యోగుల కరువుభత్యాలు పెంచడంతోపాటు సరుకులరవాణా తగ్గిపోయినందువల్లకూడా రైల్వేల ఆదాయ వ్యయ అంచనాలు తారుమారైనాయని మంత్రి వివరించారు.

ప్రణాళికాపథకాల అమలు నిలిచిపోవడం, పారిశ్రామిక రంగంలో మాంద్యం ఏర్పడటంవల్ల కూడా రైల్వేల ఆదాయం దెబ్బతిన్నది. అయినప్పటికి రైల్వేల ఆర్థిక పరిస్థితి పటిష్ఠంగానే ఉన్నదని మంత్రి అన్నారు.

నిర్వహణవ్యయం పెరిగిపోయినందున. వ్యయకార్పణ్యచర్యలను మరీ తీవ్రంగా అమలుజరపడానికి వీలులేనందున ప్రయాణ చార్జీలు, సరుకుల రవాణా రేట్లు పెంచుతున్నామన్న మంత్రి వాదన సమంజసంగా లేదు. వేతనాల పెరుగుదల యేటేటా పెరుగుతూ ఉండటమన్నది ఒక్క రైల్వేలకుమాత్రమే పరిమితమైనఅంశం కాదు తద్వారా నిర్వహణవ్యయంలో కలిగే పెరుగుదల రాకపోకలు, సరుకులరవాణా పెరుగుదలవల్ల లభించే ఆదనపు ఆదాయంవల్ల సర్దుబాటు అవుతాయి. అది సరయైన వ్యాపారపద్ధతి కాని రైల్వేలకు గుత్తాధిపత్యం ఉన్నదనే భావం చేత రవాణారేటును ఎప్పటికప్పుడు పెంచడం మూలంగా సరుకుల రవాణా ప్రత్యామ్నాయమార్గాలద్వారా జరుగుతున్నది. రోడ్డురవాణావ్యవస్థ రైల్వేలకు పెద్ద పోటీగా తయారైనది ఈ విషయాన్ని రైల్వేమంత్రిగారు పరోక్షంగా తమ ప్రసంగంలో అంగీకరించారు. కనుకనే ఆదాయమార్గాలను అభివృద్ధిపరచుకునే కృషిని వివరిస్తూ 1968-69 లో సరుకుల రవాణావేరే మార్గాలకు మళకుండా చర్యలు గైకొంటామని, రవాణా దార్లకు పదుపాయాలను కల్పించి ఆకర్షించడానికి కృషి జరుపుతామని, అనివార్య కారణాలవల్ల ప్రస్తుతం వేరే మార్గాలుగా రవాణాఅవుతున్న సరుకునుకూడా రైల్వేల ద్వారా రవాణాచేసేటట్లు కృషిచేస్తామని అన్నారు

మరి ఈ లక్ష్యానికి రేట్ల హెచ్చింపునకు పొంతన కుదర్చడ మెలాగో అర్థంకాదు. సరుకుల రవాణావ్యాపారంలో ప్రధానంగా సరుకుల భద్రత. త్వరగా గమ్యానికిచేర్చడం, చవకరేటు ముఖ్యాకర్షణలు. ఇందులో మొదటిరెండు రైల్వేలలో ఎలాగూ లేవు ఇక మూడవ ఆకర్షణకూడా క్రమంగా తొలగిపోతున్నది. దీనివల్ల రైల్వేవ్యాపారం పెరగడానికి ఎలాగూ దోహదం చేకూరదు పైగా ఈసాకుతో వర్తకులు ప్రజల నిత్యావసరవస్తువుల ధరలను పెంచి ఆ బాధ్యతనంతా రైల్వేలపైకి త్రోసే ప్రమాదం ఉంటుంది

ఇక ప్రయాణికులగురించి పరిశీలిస్తే సామాన్యుని ముఖ్య ప్రయాణసౌకర్యాలలో రైల్వేఒకటి అధికాదాయవర్గాలవారికి రకరకాల ప్రయాణసౌకర్యాలు ఎన్నోఉన్నాయి. కాని సామాన్యుని దూరప్రయాణాలకు రైల్వేలుతప్ప మరోసౌకర్యం లేదు ఆకారణంగానే ప్రయాణచార్జీలద్వారా రైల్వేలకు లభిస్తున్న రాబడి స్థిరంగాఉంటూ వచ్చినది కాని గత కొన్నేళ్లలో ఒకవంక రోడ్డురవాణావ్యవస్థ విస్తరించడం. మరోవంక రైలు ప్రయాణచార్జీలను పదేపదే పెంచడంతో సామాన్యునికి కూడా రైలుప్రయాణాలవల లభిస్తున్న పదుపాయాలు పన్నగిల్లుతూ వస్తున్నాయి ఇది వాంఛనీయమైన పరిణామంకాదు

రైల్వేలు ప్రజోపయోగకరమైన సర్వీసులు అన్న విషయం మరువరాదు ఇతరదేశాలతో పోల్చిచూచినప్పుడు మనరైళ్లలో ప్రయాణీకులకు ఉన్న సౌకర్యాలు చాలాస్వల్పం అదనపు సౌకర్యాలకోసం ప్రయాణీకులు ఎంతో ఆతృతతో చూస్తున్న తరుణంలో సౌకర్యాలు కల్పించకపోగా చార్జీలను హెచ్చించడం మరీ బాధాకరమైనవిషయం పైగా లాభపాటికావన్న దృష్టితో కొన్ని లైనులను మూసివేయడానికి కూడా నిర్ణయించారు శ్రేయోరాజ్యస్థాపనకు కంకణంధరించిన ప్రభుత్వ యాజమాన్యంలోగల వ్యవస్థ నిర్వహణ ఈవిధంగా ఉండటం విడ్డూరమైన విషయం.

సాంకేతిక ఆర్థిక రంగాలలో భారత రష్యా దేశాల సహకారం

సోవియట్ యూనియన్‌కి స్వతంత్రభారతదేశానికి చాలా సంవత్సరాలుగా విన్నిహితమైన స్నేహ సహకార బంధాలు ఏర్పడి వున్నాయి.

వివిధ రంగాలలో మన ఉభయ దేశాలూ సహకరించుకుంటున్నాయి. స్నేహ పూరితమైన చక్కని ఇరుగు పొరుగు సంబంధాలతో కూడిన ఈ సహకారం అద్భుత ఫలితాలనిస్తోంది

ఆదర్శప్రాయమైన ఈ సోవియట్ భారత ఆర్థిక సాంకేతిక సహకారం సంపూర్ణ సమానత్వం. ఒకదోరుల సర్వాంగ సహోదరభావాన్ని గౌరవించడం ఒకరి ఆ తరంగిక వ్యవహారాలలోమరొకరు జోక్యం కలిగించుకోకుండా వుండటము. పరస్పర లాభము అనే మూలాలపై ఆధారపడి వుంది భారతదేశంలో నిజమైన స్వతంత్ర జాతీయ ఆర్థిక వ్యవస్థను. బాగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థను వెలకొల్పడమే దాని ఆశయం.

ఇప్పుడున్న ఒడంబడికలనుసరించి సోవియట్ యూనియన్ భారతదేశాలు 60కిపైగా పారిశ్రామిక తదితర ప్రాజెక్టుల నిర్మాణంలో సహకరించుకుంటున్నాయి. సోవియట్ యూనియన్ భారతదేశాలమధ్య కొనసాగే ఈ ఆర్థిక సహకారంలో వున్న ప్రధాన విషయం భారతదేశంలో పరిశ్రమరంగంలో పారిశ్రామిక సంస్థలను భారీ పరిశ్రమలను వెలకొల్పడానికే సహాయం చేయడం.

సోవియట్ యూనియన్ భారత దేశాలమధ్య ఆర్థిక సాంకేతిక సహకారానికి మొట్టమొదట ఒడంబడిక పద మూడేళ్ళ క్రిందట అంటే 1955 ఫిబ్రవరి 2వ తేదీన చేసుకోబడింది.

ఈ ఒడంబడిక ననుసరించి మిత్రభారతదేశానికి భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణంలో సహాయం చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది. నేడు ఈ భిలాయ్ ఉక్కు కర్మాగారం భారతదేశంలోహ పరిశ్రమకు ఒక గర్వకారణంగా వుంది సోవియట్ భారత సహకారానికి ఒక చిహ్నమైంది. ఈకర్మాగారపుఉత్పాదన శక్తి ఇప్పుడు సాలుకు 25లక్షల టన్నులకు పెంచబడింది భారతదేశపు ఉక్కు పరిశ్రమ ఉత్పత్తిదేనే మొత్తంఉక్కులో భాగం గోవంతు ఈ కర్మాగారంలోనే తయారవుతోంది.

భారతదేశంలో సోవియట్ సహకారంతో వెలకొల్పబడుతున్న విద్యుత్ కేంద్రాల ఉత్పాదకశక్తి 50లక్షల కిలోవాట్లకు మించుతుంది. ఈ కేంద్రాలలో భాక్రా జలవిద్యుత్ కేంద్రం (60 వేల కిలోవాట్లు) పై వేలి ఉష్ణ విద్యుత్ కేంద్రం (దీని ఉత్పాదనశక్తి కూడ ఇదమిత్థమని చెప్పలేం) చెప్పుకోతగ్గవి

భారతదేశాన్ని నేడు ఎదుర్కొంటూ ఉన్న అత్యంత ముఖ్య సమస్యలలో ఒకటైన ఆహార సమస్య పరిష్కరించడానికి భారత వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో కూడా సోవియట్ యూనియన్ సహాయం అపారం. 12 వేల హెక్టారుల పై శాల్యాంగల మూరత్ ఘడ్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం సోవియట్ సాంకేతిక సహకారంతోనే వెలకొల్పబడింది. ఇది ఆగ్నేయఆసియాలోని ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాలలో కెల్లా పెద్దది. మూరత్‌ఘడ్‌కు దగ్గరలోనే తెత్రర్ పద 7 వేల హెక్టారుల వైశాల్యంగల మరొక ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం కూడా సోవియట్ సహకారంతోనే వెలకొల్పబడింది.

అనిగాక, ఒక్కొక్కటి 3-4 వేల హెక్టారుల పైశాల్యం గల మరో 6 ప్రభుత్వ వితరణ క్షేత్రాలకు కావలసిన వ్యవసాయక యంత్రాలను భారత దేశానికి బహుమతిగా ఇవ్వడానికి సోవియట్ యూనియన్ నిశ్చయించింది. వీటికి తోడు మరో 10 ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకు 15 యంత్రాలను అద్దెకిచ్చే కేంద్రాలకు కావలసిన వ్యవసాయక యంత్రాలను కూడా అత్యల్పమైన వడ్డీపై అప్పుగా ఇవ్వడానికి కూడా సోవియట్ యూనియన్ అంగీకరించింది.

సాంకేతిక సహాయం

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన వెంటనే ఎదుర్కొనవలసి వచ్చిన అత్యంత ప్రధాన సమస్యలలో ఒకటి తక్షణమే పరిష్కరించ వలసిన వాటిలో ఒకటి సాంకేతిక నిపుణులకొరతను తొలగించడం. ఈ సమస్యను పరిష్కరించడంలో కూడా సోవియట్ యూనియన్ భారతదేశానికి సహాయం చేస్తోంది. సోవియట్ యూనియన్ సహకారంతో బొంబాయిలో సాంకేతిక విద్యా సంస్థ (ఐ. ఐ. టి) వెలకొల్పబడింది. భారతదేశంలో వున్న ఉత్తమమైన, కీర్తిది అయిన ఉన్నత విద్యా సంస్థలలో అది ఒకటి బొంబాయిలోని ఈ విద్యాసంస్థలో సివిల్, ఎలెక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగు. లోహ పారిశ్రామిక విజ్ఞానమూ బోధింపబడుతున్నాయి. దాదాపు 2000 మందికి పైగా విద్యార్థులు 25 మంది పోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థులు చదువుతున్నారు.

1966 డిసెంబరు 10వ తేదీన సఫలతాలు జరిగిన భారత-సోవియట్ ఒడంబడిక ననుసరించి వివిధ ఉన్నత విద్యా సంస్థలలో కొత్తగా 4 స్వతంత్రత విద్యా పీఠాలను వెలకొల్పడానికి (వాటిలో రెండు లోహ పారిశ్రామిక విజ్ఞాన, భూభౌతిక శాస్త్రం బోధించే పీఠాలు) మరో పాలుగు సాంకేతిక పాఠశాలలను (లోహ పారిశ్రామిక విద్య, యంత్ర నిర్మాణం, విద్యుత్ యంత్ర నిర్మాణం, మూవెళ్ళ ఖనిజవాయు పారిశ్రామిక విద్యలతోడిదే పాఠశాలలు) ఇతరవిద్యా సంస్థలను వెలకొల్పడానికి సోవియట్ యూనియన్ సహకరిస్తోంది.

సోవియట్ ఆర్థిక సాంకేతిక సహకారంతో వెలకొల్పబడే ప్రాజెక్టుల నిర్మాణంలో భారతీయ మిత్రులతో పాటుపనిచేసే సోవియట్ నిపుణులుతమ సాంకేతిక విజ్ఞానాన్ని అనుభవాన్ని వారికి పంచేవారు అందజేస్తున్నారు భారత దేశంలోనున్న కొన్ని డబుల నిర్మాణస్థలాలు, చమురు, ఖనిజవాయు ఉత్పత్తికే దారులుసాంకేతికనిపుణులకి పెద్ద ఎత్తున తర్ఫీదు నిచ్చే పాఠశాలలుగా తయారయాయి. ఆ విధంగా ఒక్క భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణంలోనే దాదాపు 10 వేలమందిభారతీయ సాంకేతికనిపుణులు. నేర్పరులైన శాస్త్రీకులుతర్ఫీదు చేయబడ్డారు. చమురు పరిశ్రమలో 3600 మందినిపుణులకు శిక్షణ ఇవ్వబడింది.

సోవియటు యూనియన్‌లో నున్న పారిశ్రామిక సంస్థలలోనూ ఉన్నత విద్యా సంస్థలలోనూ కూడా భారతీయ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నేర్పరులైన శాస్త్రీకులు పరిశోధకులు తర్ఫీదు పొందుతున్నారు. సోవియటు యూనియన్‌లో ఇప్పటికి 2వేల మందికిపైగా భారతీయులు సాంకేతికశిక్షణపొందారు. వారుగాక, కొన్ని వందల మంది భారతీయ విద్యార్థులు సోవియట్ ఉన్నత విద్యాసంస్థలలో పట్టభద్రులయారు. కొన్ని డజనుల మంది భారతీయ పోస్టు గ్రాడ్యుయేటు సోవియట్ పరిశోధక సంస్థలలోను విద్యా సంస్థలలోనూ డిగ్రీలు పుచ్చుకున్నారు.

1967 నవంబరులో ఢిల్లీలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ. జాతీయ విమోచన కోసం భారత దేశం సాగించిన పోరాటంలో సోవియట్ యూనియన్ భారత దేశాన్ని బలపర్చిందని, స్వాతంత్ర్యం లభించిన తరువాత కూడా భారతదేశానికి ఆర్థికంగానూ ఇతర రకాలు సాయం గొప్పసహాయం చేస్తోందని చెప్పారు. కాని భారతదేశం సోవియట్ ప్రజలమంచి పొందే ప్రత్యేక చిలువైన పద్ధతి వ్యవహరయ పూర్వకమైన స్నేహం అనిపించిందన్నారు.

ఉభయ దేశాలమధ్య విజయవంతంగానూ దినదిన ప్రవర్ధమానంగానూ కొనసాగుతూన్న ఆర్థిక సంబంధాలు దాని సేధ్యనవరుస్తున్నాయి. సోవియట్ యూనియన్ భారతదేశాల ప్రజలమధ్య స్నేహ సంబంధాలను మరింత బలపరుస్తున్నాయి. (నోవోస్తి)

వాణిజ్య వేత్తల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (పి. టి. ఐ; యు. ఎన్. ఐ)

రైల్వేల నిర్వహణ వ్యయాన్ని భరించడానికై నేడు ప్రవేశపెట్టిన ప్రయాణం, రవాణా చార్జీలను పెంచడం అవసరమైనదని రైల్వేశాఖ అధ్యక్షుడు శ్రీ జి. డి. ఘండేల్వాల్ నేడిక్కడని లోక్‌సభలో సమర్థించారు

గత సంవత్సరం పెంచినట్టుగానే ఈ పడుకూడా ప్రయాణం, రవాణా చార్జీలు పెంచడంవల్ల ఈ బడ్జెటు ప్రజల నిరసనకు గురికాక తప్పదని భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు డాక్టర్ ఆర్. సి సూరీ వ్యాఖ్యానించారు.

వాగ్దానం చేసినట్టు పొదుపు చర్యలు ఎక్కువ చేయకుండానే ప్రయాణం, రవాణా చార్జీలు పెంచడం అసమర్థత వల్ల కలుగుతున్న నష్టాలు పూడ్చుకోవడానికి ప్రయత్నించడమేనని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య నేడు విమర్శించినది.

ఉత్తరకొరియా గగన సీమ అతిక్రమణపై అమెరికా ఒప్పుకోలు

సాన్ ఫ్రాన్సిస్కో (కొరియా) ఫిబ్రవరి 19 (ఎ.పి.)

తమ విమానాలు రెండు ఉత్తర కొరియా గగనసీమను అతిక్రమించినట్టు అమెరికా నేడు ఒప్పుకొన్నది. ఆ సంఘటనపై అమెరికా అధికార ప్రతినిధి క్షమాపణ చెప్పారు.

వాతావరణం అనుకూలంగా లేకపోవడం, పైలెట్టు కొరియా భూభాగానికి కొత్తవారు కావడం, విమానంలో కొన్నివికిరణాలు పరిగా నివేదించకపోవడంవల్ల ఆ రెండువిమానాలు నిన్న మధ్యాహ్నం ఉత్తరకొరియా గగనసీమను అతిక్రమించాయని కొరియా యుద్ధవిరమణ సంయుక్త పర్యవేక్షక సంఘ సమావేశంలో సమితి ప్రతినిధి రియర్ అడ్మిరల్ జాన్ వి. స్మిత్ చెప్పారు.

మైసూర్ హోమ్‌మంత్రి ఎమ్.వి. రామారావు రాజీనామా

బెంగుళూర్, ఫిబ్రవరి 20 (యుఎన్ఐ)

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా హర్యానా మధ్యంతర ఎన్నికలలో పార్టీ ప్రచార నిర్వహణ బాధ్యతలను నిర్వహించవలసి ఉండడం దృష్ట్యా మైసూరు హోమ్‌మంత్రి శ్రీ ఎమ్ వి. రామారావు తను మంత్రిపదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి ఈ రాజీనామాను గవర్నర్‌కు పంపగా విన్న రాత్రి ఆయన ఆమోదించారు.

శ్రీ రామారావు రెండు రోజుల్లో ఢిల్లీ బయలుదేరి వెడతారు.

దక్షిణ ఫ్రికాపై ఒత్తిడి అవసరం

భద్రతామండలి సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి ఉద్ఘాటన

న్యూయార్క్, ఫిబ్రవరి 20, రాయిటర్

విదేశాల చేరారోపణలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిర్వహించిన 166 మంది నైరుతి ఆఫ్రికా దేశస్థులను విడుదల చేయించడానికి పరిశీలన మార్గంగా దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షల విధించాలని ఇండియా నిన్న భద్రతా మండలికి విజ్ఞప్తి చేసినది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తెలివి తెచ్చుకొని వ్యవహరించేటట్లు చేయడం దౌత్య మార్గాల ద్వారా సాధ్యంకాదన్న విషయం స్పష్టమవుతున్నందున చేతనర్థిక ఆంక్షలు విధించడం అత్యవసరమని భారత ప్రతినిధి శ్రీ జి పార్థసారథి భద్రతామండలి సమావేశంలో అన్నారు.

అనంతరమే దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే పరిస్థితి నెదుర్కోవడానికి భద్రతామండలి వెనుదీయరాదని శ్రీ పార్థసారథి అన్నారు.

నైరుతి ఆఫ్రికా దేశస్థులను విడుదల చేయించడం భద్రతామండలి బాధ్యత అని ఆయన అభివర్ణించారు.

భద్రతామండలి గత రెండు రోజులుగా ఈ విషయంపై చర్చలు జరుపుతున్నది.

ఈ రోజు సాయంత్రం జరిగిన సమావేశం నిరవధికంగా వాయిదా పడినది.

దక్షిణాఫ్రికా మిత్రదేశాలు కొన్ని రహస్యంగా ఆదేశానికిసహాయంచేయడం ఉండరాదని, ఈనాడు కాకపోతే దక్షిణాఫ్రికా ఇతరజాతీయులకు సమితి ఆదేశాలను తిరస్కరించలేదనీ అందువల్ల గట్టి చర్యలను గైకొని నైరుతి ఆఫ్రికా దేశస్థులను విడుదల చేసేటట్లు దక్షిణాఫ్రికాపై ఒత్తిడి తీసుకురావాలని శ్రీ పార్థసారథి అన్నారు.

కచ్ ట్రిబ్యునల్ తీర్పు జాతీయ వాదానికే సవాల్

బద్రీవిశాల్ పిటీ వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19

అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటరీకార్యదర్శి శాసనసభ్యుడు శ్రీ బద్రీవిశాల్ పిటీ కచ్ ట్రిబ్యునల్ తీర్పుపై వ్యాఖ్యానిస్తూ ట్రిబ్యునల్ 820 చదరపు మైళ్ళ భారతభూభాగాన్ని పాకిస్తాన్‌కు దత్తం చేయడం అత్యంత మన జాతీయ వాదానికి తీవ్రమైనటువంటి హెచ్చరిక అని అన్నారు.

"ప్రధాని కనీస ధర్మం గౌరవంగా రాజీనామా ఇవ్వడం" అని శ్రీ బద్రీ విశాల్ పిట్టి అన్నారు.

కేంద్ర మంత్రివర్గం రాజీనామా చేయాలని జనసంఘ్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (యు ఎన్. ఐ)

కచ్ విషయంలో అరిష్టదాయకంగా వ్యవహరించిన కేంద్ర మంత్రివర్గానికి ఇక ఏ మాత్రం అధికారంలో ఉండే హక్కు లేదనీ కాబట్టి వెంటనే రాజీనామా చేయాలని జనసంఘ్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం కోరింది.

ట్రిబ్యునల్ తీర్పుపై ప్రధానితో అంతకు ముందు జరిపిన చర్చల గురించి కార్యవర్గ అత్యవసర సమావేశంలో శ్రీయుతులు వాజపేయి ఎస్.ఎన్. భండారి వివరించారు.

కచ్ వివాద పరిష్కారానికి ఏర్పాటైన ట్రిబ్యునల్ విచారణ జరిపిన సందర్భంలో ప్రభుత్వం పరిణామ అధికారాలు చూపలేక పోయినదని కార్యవర్గం గత రాత్రి ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది.

రాజ్యాంగాన్ని పరిరక్షించడం కూడా ప్రాంత భూభాగాన్ని విభజించే అధికారం ప్రభుత్వానికి లేదని పెద్ద భారీ విషయంలో సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పువల్ల స్పష్టమైనదని అతీర్మానంలో పేర్కొన్నది.

కచ్ ప్రాంతంపై పాకిస్తాన్ దురాక్రమణకు పాల్పడినప్పుడు దేశ ప్రజల విశ్వాసాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరించినదని విదేశాలకు తీర్పుపై ఆ తర్జాతీయ ట్రిబ్యునల్‌కు వెళ్ళడానికి ఆ ప్రభుత్వం అంగీకరించినదనీ కార్యవర్గం విమర్శించినది.

వివిధపార్టీల అసంతృప్తి

కచ్ వివాదంపై ట్రిబ్యునల్ తీర్పు భారత రాజ్యాంగానికే అవమానకరమని ఎస్. ఎస్. పి. జాతీయకుడు శ్రీ రాజ్ నారాయణ విమర్శించారు.

ఆతీర్పు అమలుకు ప్రభుత్వం అంగీకరిస్తే ప్రభుత్వాన్ని కూలదోయడానికి పోరాటం జరపవలసిఉంటుందని ఆయన అన్నారు.

దేశవిభజన సమయంలో ప్రాదేశిక సమగ్రత పరిరక్షణగట్టి ప్రభుత్వం సవ్యంగా వ్యవహరించకపోవడమే పెద్ద తప్పు అని పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్.జి. గోరే అన్నారు.

అసలు భారత భూభాగమైనప్పుడు మధ్యవర్తిత్వానికి వివాదసమర్పణకే పొరపాటని మితవాదక మ్యూనిస్ట్ పార్టీ పూనాశాఖ విమర్శించింది.

ట్రిబ్యునల్ అవార్డును పూర్తిగా మానివేయాలని శ్రీ భూపేశ్ గుప్తా అన్నారు.

9నెలలలో 869రైలు ప్రమాదాలు

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 (యుఎన్ఐ)

గత సంవత్సరం వ్యవధి - డిసెంబరు నెలలుమధ్య కాలంలో సంభవించిన 869 రైలుప్రమాదాలలో 7 ప్రమాదాలకు విధ్వంసకర్యలు కారణమని నేడు రాజ్యసభలో శ్రీ వి. ఎమ్. చౌర్డియా అడిగిన ప్రశ్నకు రైల్వేమంత్రి శ్రీ సి.ఎమ్. పూనాచా సమాధానమిచ్చారు.

ఈ ప్రమాదాలలో 116మంది మరణించారనీ వస్తుమైన ఆస్తినష్టం 97 లక్షల రూపాయలు ఉంటుందనీఅంచనా వేసానని ఆయన చెప్పారు.

ఈనెల 12న విశాఖలో 2 అగ్నిప్రమాదాలు, ముగ్గురి మృతి

హైదరాబాద్ ఫిబ్రవరి 19 (పి టి ఐ)

విశాఖపట్నం పట్టణంలో ఈనెల 12న సంభవించిన అగ్నిప్రమాదంలో ముగ్గురు మృతి చెందారని కథనాలు చదివాయినవని పేర్కొన్న ఇళ్ళు దగ్ధమైనవనీ నేడుఅసెంబ్లీలో రవిమ్యూనిస్టు సభ్యుడు రాష్ట్రీయ మ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. వి. నరసింగరావు వెలడించారు.

వర్షంలో వచ్చిన ఒక పావదాన తీర్మానానికి రవిమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నరసింగరావు జవాబుదారుగా అనిరోజున విశాఖజిల్లా శృంగవరపుకోట తాలూకాలో మరో అగ్నిప్రమాదం జరిగిందనీ దీనిలో 120 ఇళ్ళుదగ్ధమైనవనీఅన్నారు ఈ రెండు చోట్ల జరిగిన అగ్నిప్రమాదాలలో రెండు లక్షల రూపాయలకు పైగా విలువచేయు ఆస్తినష్టమైనదనీ ఆయన చెప్పారు. అగ్నిప్రమాద బాధితులకు పలువిధ సహాయం అందచేయడమైనదని ఆయన తెలిపారు.

శాంతినగర్‌లో సబ్ పోస్టాఫీసు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ఎన్ఎస్ఎస్

శాంతినగర్‌లో కొత్తగా ఏర్పాటైన సబ్ పోస్టాఫీసు నేడు పనిచేయ ప్రారంభించింది.

ప్రజావాణి

రెండవ గ్రేడు తెలుగు పండితుల జీతాలు

ఆర్యా,

రెండవ గ్రేడు తెలుగు పండితుల నీతి అధ్యాన్నముగా యున్నది. పూర్వము 80-160 గ్రేడులోనియాను కము చేసి ఈమధ్య శిక్షణదేవరులకు ఇంక్రిమెంటు" వర్తించు. అని నిలుపుదల చేసివారు. ఒకప్పుడు తెలుగు పండితుల కొరత కలదని కాని. మరియేకారణమునగాని ఇంక్రిమెంటు మంజూరు చేసివారు. పండితులు అధికమైనారని కాని, శిక్షణ పొందలేదనిగాని పూర్వము నియమితులైనవారి ఇంక్రిమెంటు ఆపి వారి జీవితమునకు కష్టము కలిగించుట "అధికారులకు న్యాయము కాదు. పదేన వివరణ యుండిన కొత్తగానేరు వారికే యుండవలెను నర్సీపట్నములో నున్న వారి గోతులు గోయుటకాపన ప్రమేయము కాకూడదు.

నర్సీపట్నములో ఉన్న రెండవ గ్రేడు తెలుగు పండితులు శిక్షణ పొందు అవకాశము ఎచ్చటను గానరాదు. ఉన్నట్టి శిక్షణ సంస్థలు మొదటిగ్రేడు వారుకుంబంధించినవి. ఈ విషయమును అధికారులు పరిశీలించి పూర్వీకులకు ఇంక్రిమెంటు నిలుపుదల లేకుండగాను శిక్షణ పొందు మార్గమును కలిగించగలరని ఆశించుచున్నాము.

టి ఎస్. మూర్తి

(అధ్యాపకులు) ఎం.ఆర్. కళాశాల

ఎడపల్లి

* * *

వేములవాడ యాత్రికుల ఇక్కట్లు

ఆర్యా,

దక్షిణకాశియని ప్రసిద్ధి కెక్కిన వేములవాడ యాత్రాస్థలము కరీంనగరం జిల్లాలో ఉన్నది. దీనికి రెండు పైపుల వాంపల్లి-అగ్రహారం అనే యాత్రాస్థలాలు కూడా వున్నాయి. ఫిబ్రవరి మండి మే నెల వరకు అసంఖ్యాకమైన యాత్రికులు వీటిని సందర్శించడానికి వస్తుంటారు. ఆర్. టి. సి. అధికారులు యాత్రికుల సౌకర్యార్థం కరీంనగరం నుండి వేములవాడ కాకుండా రెడ్డి మండి వేములవాడ స్పెషల్ బస్సులు నడుపుతుంటారు. ఈ బస్సుల మధ్య స్టేజీలలో ఆగవు. సిరిసిల్ల స్టేజి తర్వాత వెంకటాపురం స్టేజీకలదు. సుమారు 50 గ్రామాలవాళ్ళు యిదే స్టేజి వద్ద బస్సుకొరకు వేచియుంటారు. ఇది రూటుపై నర్సాల్ బ్రాంచింగ్ స్టేజి కలదు. ఇది మెదక్ నిజామాబాద్ జిల్లాలను కలిపే స్టేజి ఈ రెండు జిల్లాల యాత్రికులు ఇక్కడ బస్సుకొరకు వేచియుంటారు. ఈ స్టేజివద్ద బస్సు దొరకక శివరాత్రి జాగరణలు చేయవలసి వస్తున్నది. వేములవాడకు వెళ్ళిన యాత్రికులు వాంపల్లి, అగ్రహారం కూడా వెళ్ళుతుంటారు కాని ఈస్టేజివద్దకూడా బస్సులను ఆపరు.

కావున ఆర్. టి. సి. అధికారులు యాత్రికుల సౌకర్యార్థం వేములవాడ మండి నర్సాల బ్రాంచింగ్ వరకు కొన్ని స్పెషల్ బస్సులు నిర్వాటుచేసి అన్ని స్టేజీలపై ఆగునటు ఆదేశించగలరని విజ్ఞప్తి చేయుచున్నాము.

ఎ. రాజిరెడి

బి. చంద్రమౌళి

సిరిసిల్ల

* * *

కోమటిపల్లి దేవాలయ పునరుద్ధరణ

ఆర్యా,

కోనసీమలో కోనగాము లోని శ్రీ శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారిదేవాలయాన్ని ఉద్ధరించటానికి ప్రజలు అన్ని ప్రాంతీయులు. యదాశక్తి ఇతరులకిచ్చే దానధర్మాలతోపాటు ఈ కార్యము పై అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆ జూలి విరివిగా విరాళాలు ఇస్తు కొన్నవనల నిండని శిక్షకులకు అడ్డు దమ్మలకు సుగుణాలు నిచ్చుటకు శ్రీ శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ పునరుద్ధరణ కమిటీ తరపున నేను పని చేయుచున్నాము.

(శ్రీ శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ పునరుద్ధరణ కమిటీ

కోమటిపల్లి

* * *

సరోవర నిర్మాణమునకై విజ్ఞప్తి

ఆర్యా,

హైదరాబాదు భారత దేశమందలి ముఖ్యమైన నగరములలో నొకటి ఉత్తర ప్రదేశ్‌కు రాజధాని చదువుకొన్న మైనది. ఈ నగరములోని పెద



మెసర్స్ చారేసియా రబ్బర్ లిమిటెడ్ అధిపతి శ్రీ డి.డి. చారేసియా ఇటీవల నగరంలోని సైకిల్ డీలర్లను కలుసుకొన్నప్పటి దృశ్యం కంపెనీ సానిక ప్రతినిధి శ్రీ జె సి భల్లా కూడా చిత్రంలో [illegible]

రాష్ట్రంలో ఎరువుల కర్మాగారం ఏర్పాటుకై కేంద్రంపై ఒత్తిడి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసే రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలలో ఒక్క ఫ్యాక్టరీనైనా మన రాష్ట్రంలో ఏర్పాటు చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చెస్తున్నామని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

విశాఖ పట్టణంలో ప్రైవేటు రంగంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి కొన్ని ప్రైవేటు కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. మార్చి నెలాఖరు నాటికి పరిస్థితి స్పష్టంకాగలదని ఆయన అన్నారు.

మారత్‌గడ్ వ్యవసాయక్షేత్రంలో వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావుకు వ్యవసాయశాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిపుణులతో కలసి రాష్ట్ర వ్యవసాయ శాఖాధికారులను కూడా తీసుకొనవలసి క్షేత్రం ఏర్పాటుకు అనువైన పరిస్థితులు వారు అన్వేషిస్తున్నారని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. క్షేత్రం ఏర్పాటుచేయడానికి 8 నుండి 10 వేల ఎకరాలవరకు ఏకఖండంగా ఉండే పొలం కావాలని, అట్టి పొలం ఎక్కడైనా ఉంటే ప్రభుత్వానికి తెలియచేయవలసినదిగా కోరుతున్నానని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో 30 ప్రభుత్వ విత్తనాల క్షేత్రాలు ఉన్నాయని ప్రైవేటు క్షేత్రాలలో కన్నా ఇక్కడ ఉత్పత్తి తక్కువ వేయినప్పటికి ప్రభుత్వ క్షేత్రాల అవశ్యకత కూడా ఉన్నదని శ్రీ తిమ్మారెడ్డి మరొక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

రాష్ట్రంలో గత సంవత్సరం రెండు మూడు లక్షల టన్నుల ఎరువులు అమ్ముడు పోలేదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

వర్తమాన సంవత్సరంలో 10 లక్షల టన్నుల రసాయనిక ఎరువులు కేటాయించవలసినదిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వంకోరినదని అయితే 8 లక్షల టన్నుల ఎరువులు సరఫరా చేయడానికి మాత్రమే కేంద్రం అంగీకరించినదని చాంట్లో 6 లక్షల టన్నులు ఇప్పటికే సరఫరా చేసినదని ఆయన చెప్పారు.

రసాయనిక ఎరువుల పంపిణీ విరివిగా జరిగేట్లు చూడాలనే నిర్ణయాను సారం ఇంతవరకు 1100 పర్మిట్లు మంజూరుచేసామని. పర్మిట్లకై దరఖాస్తు చేసిన వారందరికి కూడా పర్మిట్లు ఇవ్వబడ్డామని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

విధుల కొరతవల్ల నిర్మల్‌లోని కోళ్ళ పెంపకం కేంద్రాన్ని మూసివేయవలసి వచ్చిందని గత ఆరు సంవత్సరాలలోను 60 వేలు నష్టం వచ్చినదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

పాలకు 5 వేలకుపై ఆదాయం వచ్చే కొన్ని గ్రామాలకు కలిపి. వి. ఎల్. డబ్ల్యు-గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్"లకు నియమించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోటరామస్వామి చెప్పారు. ఈ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు తమఅధికారం క్రింద కు వచ్చే వచ్చే గ్రామాల పరిశాలనా వ్యవహారాలను, శిక్షణసమాళ్ళను పర్యవేక్షిస్తారని వి.యల్. డబ్ల్యు నిధులను కూడా నిర్వహిస్తారని ఆయన చెప్పారు. హనుమకొండ పంచాయతీసమితి నిబ్బందికి సిటీ అలౌన్స్ చెల్లిస్తున్నట్టు మంత్రి చెప్పారు. సమితి కార్యాలయం వరంగల్ మునిసిపల్ హద్దులలో ఉన్నందువల్ల యీ విధంగా అలౌన్స్ చెల్లిస్తున్నారని ఆయన వివరించారు. ఈవిధంగా అలౌన్స్ చెల్లించేపద్ధతి పరిశీలనాదంటూ పలువురు సభ్యులు ప్రశ్నించారు. శింగారం గ్రామంలో సమితి కార్యాలయం ఏర్పాటుకు స్థలం ఉన్నదని ప్రతిపక్ష సభ్యులువాదించారు.

సమితి కార్యాలయాన్ని వరంగల్ మునిసిపల్ హద్దులలోఎందుకుఏర్పాటు చేసారనే ప్రశ్నకు వేరుసోటీస్ ఇవ్వాలని మంత్రి అనగా ప్రతిపక్ష సభ్యుని ప్రశ్నకు మంత్రి ఇప్పుడే సమాధానం చెప్పాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతులచ్చన్న గట్టిగాఅడిగారు. పంచాయతీరాజ్ సంస్థలు గ్రామీణ పాంతాల అభివృద్ధికై ఏర్పడినవని పట్టణ ప్రాంతాలలో ఉండి అవి గ్రామాలకు సేవచేయలేవని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

తప్పో ఒప్పో సమితి కార్యాలయం వరంగల్‌లో ఏర్పాటు చేసారు: పాధ్యమైనంతవరకు సమితి కార్యాలయాలను పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదు. ఇది ఏవిధంగా జరిగినదో మంత్రికి ఖచ్చితంగా తెలియదు. అందువల్ల నే ఆయన ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పలేకపోతున్నారని స్పీకర్ సుబ్బారెడ్డి స్పష్టీకరించారు.

తూప్రాన్ పాఠశాల స్వపరిపాలనదినము

తూప్రాన్, ఫిబ్రవరి 20

మెదక్ జిల్లా తూప్రాన్ ఉన్నత పాఠశాల యీ నెల 15న విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవము జరుపుకున్నారు. దీనికి విద్యార్థి సంఘ అధ్యక్షుడు ప్రధానోపాధ్యాయుడుగా వ్యవహరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేసారు.

అకౌంట్ టెస్ట్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, Feb. 20.
The candidates whose register numbers are mentioned below are provisionally declared to have passed the Account Test for Public Works Department Officers and Subordinates conducted by Andhra Pradesh Public Service Commission in November 1967.

Register Numbers: 3085 88 89 92 93 96 98 99.

3101 06 10 11 12 15 18 19 20 21 25 27 29 30 31 32 37 38 39 41 43 44 45 52 54.

3272 79 80 82.

3358 65 66 69 70 71 72 74 75 76 78 80 81 82 86 88 90.

3689 91 92 98.

3705 08 13 16 19 25 33 35 37 38 40 42.

3959 78 79 84 87 87-A 91 95 96 97 99.

4000 02 07 08 09 12 15 18 19-A 21 26 30 31 33 42 43 44 50 55. 88.

4564 65 66 66-A 68 69 75 77 84

4610 14 16 22 25 43 55 63 65 67-A 69 73 79 81 87 90 92 95 97 98.

4701-A 02 04 06 11 13 16 19 21 22 23 31 37 44 46 47 50 53 55 60 80 82 84 93.

4805 08 10 11 12 14 20 22 25 28 29 30 31 35 36 37 43 56 60 62 63 64.

5055 57 60 64 66 69 70 72 87 92

5101 05.

5373 77 81 83 87 90 94.

5402 03 06 12 17 20 30 33 35 37

5604 15 46 52.

5817 30 37 38 44 83 87.

6097.

6112-A.

6581 82 88 89 90.

6601 02 09 11 19 20 21 22 24 31 36 38 39 41 45 47 52 54 56 57 58 62 71 73 76 77 78 81 83 86 89 90 91 96 98.

6707 08 12 13 21 25 26 28 31 32-A 38 39 42 43 44 45 46 52 55 56 58 60 61 63 74 76 78 81 83 88 91.

6804 09 12 14 15 16 18 20 21 22 27 32 38 45 49 50 51 56 57 62 63 65 67 69 71 75 79-A 84 86 87 91 92 97 98 99.

6901 04 05 07 08 10 16 19 21 24 25 26 29 30 32 33 34 36 37 38 39 40 41 43 47 49 50 51 52 60 61 66 72 73 83 84 85 87 88 90 92 93 97.

7000 01 02 05 08 09 10 11 12 13 21 36 37 41 44 47 49 55 62 63 64 66 67 70 71 72 77 79 81 82 83 88 89 90 92 97.

7100 02 04 06 07 12 14 20.

7376 87.

7583 90 93 97.

7837 38 40 49 51 52 58 64 65 69 71 72 74 78 82 95 97 98.

8196.

8537 38 66 84.

8601 02 13 14 and 20 only.

పాకిస్తాన్‌కు చెందే ప్రాంత జనాభా సంఖ్య అస్పష్టం

అహ్మదాబాద్, ఫిబ్రవరి 20 (యు.ఎన్ ఐ.)

కచ్ వివాదంపై ట్రిబ్యునల్ తీర్పు వల్ల పాకిస్తాన్‌కుచెందే భూభాగంలో జనసంఖ్య ఎంతో ఎవరూ స్పష్టంగా చెప్పలేకుండా ఉన్నారు.

కచ్ జిల్లాలో సగభాగం ఉండే ఆ ప్రాంతంలో పశువులపెంపకం నివసిస్తు ఉంటారు. వారు ఎక్కడా స్థిరంగా ఉండరు. కొన్నాళ్ళు ఒకచోట ఉంటే అతరువాత మరొకచోటుకుపోతూ ఉంటారు.

ఆ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నవారేవరూ లేరని భుజ్ నియోజకవర్గం మండి గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికైన డాక్టర్ మాహిపత్రిమెహతా చెప్పారు.

1961వ సంవత్సరంలో సేకరించిన జనాభా లెక్కల ప్రకారం చాద్ బేట్ ప్రాంతంలో 171 మంది ఉన్నట్టు తెలిసింది. అయితే వారందరూ అక్కడే స్థిరనివాసం ఏర్పరచుకొన్నవారు కాదనడానికి పలుఆధారాలు ఉన్నాయి. వారందరూ పురుషులే. జనాభాలెక్కల ప్రకారం వారిలో 18 మంది రవాణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మిగతావారు ఇతర వృత్తులలో ఉన్నట్టు తెలిసింది. అక్షరాస్యుల సంఖ్య 153 ఉన్నది.

మనసైనికులు తీవ్రపోరాటం జరిపిన కంజర్ కోట, నిగాకోట ప్రాంతాలలో ఎవరూ నివసించడంలేదు.

71 రైలు మార్గాలను రద్దు చేయాలని కేంద్రం యోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

71 రైల్వే లైన్లను రద్దు చేసే విషయం పరిశీలనలో ఉన్నట్టు రైల్వేల స్టేట్ మంత్రి శ్రీ పరిమళ్ ఘోష్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్రప్రభుత్వాలతో సంప్రతించిన తర్వాతనే తుదినిర్ణయాన్ని గైకొన్నట్టు శ్రీ ఘోష్ చెప్పారు.

రైల్వేలైన్లను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మతించిన సందర్భాలలో ఆయా మార్గాలలో రోడ్డు రవాణా సర్వీస్లను మెరుగుపరచడానికి గాను రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ధన సహాయం చేయగలదని శ్రీ పరిమళ ఘోష్ చెప్పారు.

తమ రాష్ట్రాలలో రైల్వే లైన్లను రద్దు పరిచే విషయమై పలువురుసభ్యులు ఆందోళన ప్రకటించారు. ఐతే ఇప్పుడు ఈ వ్యవహారం ప్రతిపాదన స్థాయిలోనే ఉన్నదనీ. తుది నిర్ణయం గైకొనలేదని మంత్రి వివరించారు.

ఉజ్బెకిస్తాన్‌లో పరిశోధ్య విద్యా కేంద్రం

తాష్కెంట్, ఫిబ్రవరి 20

ఉజ్బెకిస్తాన్ (మధ్య ఆసియా)లో పరిశోధ్య విద్యాసంస్థ ఒకటి స్థాపించబడింది. ఈ రిపబ్లిక్‌లో పరిశోధ్యంగా పెరగడం వల్ల ఇటువంటి సంస్థకు ఆవశ్యకత ఏర్పడింది.

ఇటీవల ఐదు సంవత్సరాలలో ఉజ్బెకిస్తాన్‌లో పరిశోధ్యం రెట్టింపు అయింది. వచ్చే సంవత్సరం ఆముదర్యానది దిగువ భాగంలో 170,000 టన్నులపరిపండింపబడుతుంది.

రకరకాల పరిపంగడాలను రూపొందించడానికి పై విద్యా సంస్థ సహాయపడుతుంది.

ప్రాంతీయ భాషలలో యు.పి.యస్.సి పరీక్షల నిర్వహణకు ఏర్పాటు

త్రిభాషా సూత్రాన్ని అమలు పరచాలనే సూచనపై కేంద్రానికి వి.బి.రాజు వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (యు.ఎన్.ఐ)

త్రిభాషా సూత్రాన్ని పరిశీలంగా అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన సూచనకు అర్థం యు.పి.యస్.సి పరీక్షలకు ప్రాంతీయభాషలన్నిటిలో నిర్వహించాలనేదేనని కేంద్ర నాయకులకు రెవెన్యూమంత్రి శ్రీ వి.బి రాజు వివరించారు.

హిందీయేతర ప్రాంతాల వారిపై అధిక భారం పడకుండా చూడడానికి అదమార్గమని ఆయన చెప్పారు.

భాషా సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాభిప్రాయాలను ప్రధానికి ఇతర కేంద్ర నాయకులకూ ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఇటీవల ఆమోదించిన భాషా తీర్మాన సారాంశాన్ని కేంద్ర నాయకులకు వివరించానని పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ వి.బి. రాజు చెప్పారు.

భాషాచట్ట సవరణతోపాటు పార్లమెంటు ఆమోదించిన తీర్మానంలో కొంత వైరుధ్యం కనిపిస్తున్నదనిఆయన చెప్పారు.

సంధాన భాషగా హిందీ ఉండాలనే సూచన పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యత వ్యక్తపరిచింది. కొంత కాలంపాటు ఇంగ్లీషు హిందీ రెండూ కొనసాగాలని కూడా అభిప్రాయపడింది. అయితే అదే సమయంలో అన్ని రాష్ట్రాలూ త్రిభాషా సూత్రాన్ని అమలు పరచడం అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

యు.పి, యస్.సి. పరీక్షలను ప్రాంతీయ భాషలన్నిటిలోనూ నిర్వహించడము లోపే హిందీ యేతర ప్రాంత అభ్యర్థులపై పడే అదనపు భారంతొలగించడానికిమార్గమని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వకార్యాలయం ఏర్పాటు పద్ధతి కూడా కొరాలని కోరింది ఉద్యోగాలలో ఆయా రాష్ట్రాల వారికి ఇతోధికావకాశాలు లభించేటట్టు చేయడంఅవసరమని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

బిచ్చుకొండ పోలీస్ సబ్-ఇనస్పెక్టర్‌పై హక్కుల తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

అమర్యాదకరంగా ప్రవర్తించారంటూ నిజామాబాద్ జిల్లా బిచ్చుకొండ పోలీస్ సబ్ ఇనస్పెక్టర్ పై శ్రీ విఠల్ రెడ్డి తీసుకువచ్చిన హక్కుల తీర్మానాన్ని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి నేడు కమిటి పరిశీలనకు పంపించారు.

సమస్యను హక్కుల సంఘం పరిశీలనకు పంపేముందుగా స్పీకర్ సభలో వోటింగ్ తీసుకున్నారు. 67మందితీర్మానానికి అనుకూలంగా వోటుచేసారు.

ఒక దొంగతనం కేసులో ఫిర్యాదు దాఖలు చేయడంలోసహాయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళగా "ఎం.ఎల్.ఏ లకు పేరేపని లేదు" అని సభను అవమానపరచారని శ్రీ వెంకటరెడ్డి తీర్మానంలో పేర్కొన్నారు.

నిజామాబాద్ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ జరిపిన దర్యాప్తులో పోలీస్ అధికారి అవమానకరమైన విధంగా ప్రవర్తించలేదని తేలినదని హోం మంత్రిశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

శ్రీ విఠల్ రెడ్డి సహాయం చేయడానికి తీసుకువెళ్ళిన శ్రీ గోపాలరావు ఇచ్చిన వాఙ్మూలంలో పోలీస్ అధికారి తనను కాని, సభ్యుని కాని అవమానపరుస్తూ మాట్లాడలేదని పేర్కొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

సభ్యుడుచేసిన ఫిర్యాదులో యదార్థం ఉన్నదనేభావించి ఫిర్యాదును సభా హక్కులసంఘం పరిశీలనకు పంపడం అచారమని శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య ఎ. మాధవరావు రత్నసభాపతి, సి. హెచ్. రాజేశ్వర రావు వాదించారు పబ్ ఇనస్పెక్టర్ మాటలు సభాహక్కులకు భంగకరంగానే ఉన్నాయనికూడా వారు వాదించారు.

పోలీసు, అధికారి అవమానకరంగా ప్రవర్తించారని శ్రీ గోపాలరావు తనకు మరి ఇద్దరు శాసనసభ్యులకు కూడా చెప్పారని శ్రీ గోవర్ధనరెడ్డి అన్నారు పోలీసు అధికారివద్ద ఆవిధంగా చెప్పడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చునని శ్రీ రెడ్డి అన్నారు.

అణ్వస్త్రాలతో అమెరికా బాంబర్ల గస్తీ యానాలు

మాస్కో, ఫిబ్రవరి 20

కులేకు సమీపంలో "బి-52" బాంబర్ విమానంకూలిపోయిన సందర్భంగా సోవియట్ రాయబారి అనతోలి దోబ్రాన్యిన్ అమెరికా విదేశాంగ శాఖకు అందజేసిన ఒక లేఖలో అణు బాంబులతో గస్తీ విమానయానాలు ముఖ్యంగా సోవియట్ దేశం పరిసరాలకు సమీపంగా జరిపే యానాలు ప్రమాదకరంగామా. కవ్వింపు స్వభావంతోనూ కూడివున్నాయని అమెరికా ప్రభుత్వదృష్టికి తెలిపింది.

కేవలం సైనిక దృష్ట్యా చూచినట్లయితే యీయానాలు అనురాకెట్లు అస్తిత్వంలోవున్న దృష్ట్యా వివేకరహితమైనవి. వాటిఉద్దేశ్యం ఒక్కటే. ప్రజల భద్రత, మానవజాతి భవిష్యత్తుపట్ల బాధ్యతలేకుండా ఉద్రిక్త పరచడమే ఆ ఉద్దేశ్యం. అటువంటి చర్యలయొక్క బాధ్యత సంపూర్ణంగా అమెరికా ప్రభుత్వం మీదనే పుంటుందన్నది స్పష్టం." అని ఆమెమెమోరాండంలో తెలియ జేయబడింది.

కెనడా ప్రభుత్వానికి పార్లమెంటులో ఓటమి

అట్టావా, ఫిబ్రవరి 20 (ఎ పి)

కెనడా ప్రభుత్వానికి పన్నుల ప్రతిపాదనపై పార్లమెంటులోనిన్న ఓటమి సంభవించింది. ఆదాయం పన్నుపై కొత్త సర్చార్జీవిధిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిపాదనపై హాత్తుగా జరిగిన ఓటింగ్‌లో 2 వోట్ల తేడాతో ప్రభుత్వానికి ఓటమి సంభవించింది.

పన్నుల ప్రతిపాదన గనుక ప్రభుత్వం రాజీనామా చేయవలసి ఉంటుంది.

ఢిల్లీలో పత్రికల సిబ్బంది ప్రదర్శనల ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (పి. టి. ఐ.)

వార్తా పత్రికలు, వార్తా సంస్థల సిబ్బంది నేడు పార్లమెంటు భవనం ఎదుట జరుపదలచిన ప్రదర్శనలను. కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జైరుక్ లాల్ హామీ ఇచ్చిన హామీ దృష్ట్యా ఉపసంహరించుకున్నారు.

వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది వేజ్ బోర్డుల సిఫార్సులను అమలు పరచే విధంగా ప్రభుత్వం సకల చర్యలు గైకొనగలదని శ్రీ హోతీ హామీ ఇచ్చారు.

ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్, ఢిల్లీ వార్తా పత్రికా ఉద్యోగుల సమాఖ్య, పి.టి.ఐ. యు ఎన్.ఐ ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులతోకూడిన ప్రతిపక్ష సంఘం నేటి ప్రదర్శనల ఉపసంహరణకు నిర్ణయం గైకొన్నది.

జిబ్రాల్టర్ సమస్యపై స్పెయిన్‌తో చర్చలకు బ్రిటన్ సమ్మతి

మాడ్రిడ్, ఫిబ్రవరి 20 (ఎ.పి)

జిబ్రాల్టర్ సమస్యపై స్పెయిన్‌తో చర్చలకు బ్రిటన్ నిన్న అంగీకరించింది. చర్చలు వచ్చేనెల 18వ ప్రారంభం కావాలని నిర్ణయం జరిగింది.

స్పెయిన్ విదేశాంగ మంత్రి ఫెర్నాండోమారియా కాస్టీలియాకు బ్రిటిష్ రాయబారి అందజేసిన లేఖద్వారా ఈ నిర్ణయం తెలిపారు.

సన్‌కాస్ట్

ఆటో విడిభాగాలు

క్లచ్ హౌసింగులు, బ్రేకుడ్రమ్‌లు, కింగ్‌పిన్నులు



నమ్మకము విశ్వసము అగు ఆటో విడిభాగాలను ఎలోజుకాలోజు మెర్చుకుంటూన్నది. డిమాండును తట్టుకోడానికి సుందరమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సన్‌కాస్ట్ క్లచ్ హౌసింగులు, బ్రేకు డ్రమ్‌లు, కింగ్ పిన్నులు వగైరాలను మధురలో తమ అతిసూతనమైన ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు. సన్‌కాస్ట్ ఆటో విడిభాగాలు చాలా విశిష్టమైనవి. ఆటో మోటారుల్ ఇంజనీరింగులో దేశాల్లో తరబడ్డి మంచి అనుభవంగల సాంకేతిక విజ్ఞానుల పర్యవేక్షణ క్రింద తయారవుతున్నవి.

సుందరమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
B సూపర్ 1 & 2 ఇండస్ట్రియల్ ఎస్టేట్, మధురై 7
(టివియస్ గ్రూపు కంపెనీలకు చెందిన సంస్థ)

SUNKAST TVS

ఆం.ప్ర.4382

పసిడి పంటలకు మైకో

మన దేశంలో ఆహార సమస్యను పరిష్కరించడానికి ప్రతి భారతీయుడూ కృషిచెయ్యాలి. అది మన కర్తవ్యం. మనకు పరిపంట అతి ముఖ్యమైనది. పంట సమృద్ధిగా క్షేమంగా పండాలంటే పంటను క్రిమి కీటకాల బారి పడకుండా కాపాడాలి. ఈ సంరక్షణకు మైకోవారి 'ఎండ్రిన్' సాటిలేనిది. మైకో వారి 'ఎండ్రిన్' ప్రతిపంటకు కూడా వాడదగ్గది.

మైకో
క్రిమి సంహారక ఔషధాలు
మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర).
పోస్టుబాక్స్ నెం. 946.
గాంధీనగర్, విజయవాడ-3.

(EP MICO 12)

ఘ హైద్రాబాద్ ఆఫీస్ అడ్రస్:-
లాల్ బహదూర్ స్టేడియం
పోస్ట్ బాక్స్ నెం: 1248,
హైద్రాబాద్ (ఆ. ప్ర)

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన

(1వ పేజీ తరువాయి)

కారాల కాలం మాత్రమేఅధికారంలో ఉన్నది.

రాజీనామా సమర్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల సూచన

గవర్నరుకు రాజీనామా సమర్పించి, రాష్ట్రంలో వెంటనే రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కోరవలసినదిగా ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి.ఘోష్‌కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ పి.సి.సేన్, శ్రీ అతుల్యఘోష్ విజ్ఞప్తి చేసారు.

డాక్టర్ ఘోష్ నిన్న ఢిల్లీ నుండి విమానంలో కలకత్తాకు బయలుదేరేముందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల లేఖను ఆయనకు అందచేయడం జరిగినది. వారు ఈనెల 18వ తేదీన ఈ లేఖ వ్రాసారు.

అసెంబ్లీ సమావేశంలో పార్టీ బలాబలాలు నిర్ధారించడానికి అవకాశం లేనట్లయితే, పి.డి.ఎఫ్ కాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గం తనకు మెజారిటీ సభ్యుల మద్దతు కలదనే విషయాన్ని రుజువు చేసుకొని మంత్రివర్గాన్ని కూల ద్రోయడానికి శాసన సభలో జరిగే ప్రయత్నాలను విజయవంతంగా ఎదుర్కొన్న కలిగేదని శ్రీ అతుల్యఘోష్, శ్రీ పి. సి. సేన్ తమ లేఖలో చెప్పారు. ఏమైనప్పటికీ విస్తృత ప్రయోజనాలు, రాష్ట్ర భవిష్యత్, రాష్ట్ర శ్రేయస్సు దృష్టితో ఈమాట చెప్తున్నామని ఆ లేఖలో చెప్పారు.

రాష్ట్రపతి పర్యటన కార్యక్రమంలో మార్పు

నేటి ఉదయం కలకత్తాకు బయలుదేరవలసిన రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ తమ ప్రయాణాన్ని సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసుకున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడానికి మంత్రివర్గం నిశ్చయించినట్లయితే రాష్ట్రపతి ఆ ఉత్తర్వు మీద సంతకం చేయవలసి ఉన్నందున కలకత్తా ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు.

ఇది ఇలా ఉండగా, తొలి కార్యక్రమం ప్రకారం, రాష్ట్రపతితో కలసి కలకత్తాకు పోవలసిన ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేటి ఉదయం కలకత్తాకు తిరిగిపోయారు.

రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడానికి నిశ్చయించినపుడు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయవలసిన ఆ ప్రకరణ లేకుండా, మంత్రివర్గం రాజీనామాను సమర్పించవలసినదిగా డాక్టర్ ఘోష్‌ను ఒప్పించడానికి రాత్రి చాలా ప్రొద్దుపోయినవరకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీ నుండి విమానంలో తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి డాక్టర్ ఘోష్‌ను కలకత్తా విమానాశ్రయంలో విలేకరులు కలుసుకోగా, నేడుమధ్యాహ్నం మంత్రివర్గ సమావేశం జరుగనున్నదనీ, అపసమావేశం జరిగేలోగా రాజీనామా చెప్పలోపని అన్నారు.

ముఖ్యమంత్రితోకలసి ఢిల్లీకిపోయిన రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి.సి.చందర్ మాజీముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కూడా అదే విమానంలో ఢిల్లీనుండి తిరిగి వచ్చారు.

రాష్ట్ర నాయకులతో ఇందిర, చవాన్ చర్చలు

పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను అంగీకరించవలసినదిగా పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, హోమ్ మంత్రి శ్రీ చవాన్ గతరాత్రి నచ్చజెప్పినట్టు తెలుస్తున్నది.

అర్ధరాత్రి సమయంలో మంత్రివర్గ సమావేశం జరిగినతర్వాత, శ్రీమతి ఇందిరాగాంధీ, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకులతో సంప్రతింపులు జరిపారు. ఆమెతో చర్చలు జరిపిన వారిలో శ్రీయుతులు అతుల్యఘోష్, పి.సి. సేన్, రాష్ట్రమంత్రి శ్రీ పి. సి. చందర్ కూడా ఉన్నారు.

ప్రధానితో చర్చల అనంతరం బెంగాల్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ చవాన్‌తో కలసి డాక్టర్ పి.సి. ఘోష్ వద్దకుపోయారు. డాక్టర్ ఘోష్ ఆచార్య కృపలానీ నివాసంలో బసచేశారు. వారు డాక్టర్ ఘోష్‌నుచర్చలేపి. బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడానికి కేంద్ర మంత్రివర్గం సుముఖతను ఆయనకు తెలియపరిచారు.

కేంద్రప్రభుత్వ అభిప్రాయాన్ని తన మంత్రివర్గ సహచరులకు తెలియజేసి రేపుసాయంత్రంలోగా తుదినిర్ణయాన్ని కేంద్రానికి తెలియజేయగలనని ముఖ్యమంత్రి జవాబుచెప్పినట్టు తెలుస్తున్నది.

మైకాగనుల సిబ్బందికి కనీస వేతనాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 20

ఈ జిల్లాలో మైకా పరిశ్రమ 1968 ఏప్రిల్ 15వ తేదీ నుండి లేక ఆ తర్వాత నుండి పరిగణనలోకి తీసుకుంటూరు. ఈ ప్రకటన విషయంలో పైన పేర్కొన్న తేదీలోపుగా ఎవరివద్దనుండి అయినా సూచనలు లేక అభ్యంతరాలు వచ్చినట్లయితే వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తుంది. సూచనలను, అభ్యంతరాలను హైదరాబాదు, హిమాయత్‌నగర్‌లోని కార్మికశాఖ కమిషనరు (ఎస్టాబ్లిష్మెంట్) ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు హోం (లేబర్-2) శాఖ ప్రత్యేక కార్యదర్శికి పంపాలి.

ముసాయిదా

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సంప్రదించిన మీదట, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని మైకా కేంద్రాలలో పని చేసే వివిధ వర్గాల ఉద్యోగులకు దిగువ పేర్కొన్న విధంగా కనీస వేతనాల రేట్లను స్థిరీకరించి సవరించారు. అధికారిక గెజెట్‌లో ప్రచురించిన తేదీ నుండి ఈ కనీస వేతనాల రేట్లు అమల్లోనికి వస్తాయి:-

స్థిరీకరించిన కనీస వేతనాల రేట్లు నెలకు హెడ్ కూలీ రూ 77 గాగ్ వర్కరు రూ 90 డిస్కు వర్కర్ రూ 90 రిజిస్టరు కీపర్ లేక మ్యాగజైన్ కీపరు రూ 90 ఫిట్టర్ రూ 90 ఎలక్ట్రీషియన్ రూ 84 టర్నరు రూ 112 వెల్డరు రూ 112 బాయిలరు రూ 112 వెల్డరు రూ 112 భారీశకటం నడిపే డ్రైవరు రూ 125 తేలికపాటి శకటం నడిపేడ్రైవరు రూ 112 పాకీవాడు రూ 65.

పరిరక్షించిన కనీస వేతనాల రేట్లు నెలకు డిల్లరు రూ 90 బ్లాస్టరు రూ 112 కలపమేస్త్రీ లేక మానవ్ లేక బార్ బెంటర్ (రెండవ తరగతి) రూ 90 మైనింగ్ మేట్ రూ 167 గనిలో పని చేసే మజూరు రూ 67 బైట పనిచేసే మజూరు రూ 65 కమ్మరి రూ 90 హామర్ మ్యాన్ రూ. 65, ఇంజన్ లేక కంప్రెసర్ డ్రైవర్ -రూ. 112 బైండింగ్ ఇంజన్ డ్రైవర్ - మొదటితరగతి- రూ. 112. రెండవ తరగతి-రూ. 90. ఇంజనీరింగ్ మజూర్లు లేక క్లీనర్లు-రూ. 70, మైకా కట్టర్లు మొదటితరగతి-రూ. 70, రెండవతరగతి-రూ. 67 వెస్ట్ కట్టర్ - రూ. 65. డెస్సరు లేక సార్టర్లు- మొదటి తరగతి-రూ. 70. రెండవ తరగతి రూ. 67. పీచెర్లు లేక పిల్డ్ మైకా సార్టర్లు మొదటితరగతి-రు.70. రెండవ తరగతి-రూ. 67 పంపు లేక ప్యాన్ డ్రైవర్లు-రూ. 112.

ఒకటి మొదలు బాలుగు గ్రేడ్లమీద పనిచేసే మైకా కార్మికులు మొదటి గ్రేడ్లకు చెందినట్లుగానూ. ఇతర గ్రేడ్ల మీద పనిచేసే మైకా కార్మికులు రెండవ గ్రేడుకు చెందినట్లుగాను పరిగణించబడుతారు.

సార్టర్లు లేక డ్రెస్సర్లు - మొదటి గ్రేడు-రూ. 77. రెండవ గ్రేడు-రూ. 70. మేస్త్రీలు-రూ. 90. కండెన్సరు- మొదటి తరగతి ఒకటిలోకు రూ.1-78 రెండవ తరగతి-రూ. 1-98. 3వ తరగతి రూ. 2-38. 4వ తరగతి-3-10. నిపుణత లేని పనివారు నెలకు రూ. 65. అక్కౌంటెంటు లేక టైపిస్టు-రూ.125. క్లర్కు-రూ. 105. కంపౌండరు- రూ. 124. కీచెర్ అకౌంటెంటు- రూ. 70. వాచ్‌మన్- రూ. 65. ఆఫీసుబోయ్- రూ. 65. ఎలక్ట్రీషియన్ - రూ. 125. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ రూ. 84

(1) దినవారీ రేటును లెక్కగట్టడానికై నెలవారీ రేటును 30లో భాగించాలి. (2) వేతనపు గడువును నిర్ణయించడం జరిగినప్పుడు దినదిన వేతనపు రేటును గడువు దినముల సంఖ్యలో హెచ్చుచేయడంద్వారా ఆ కాలానికి కనీస వేతనపు రేటును లెక్కకట్టాలి. (3). పిల్లవానిని నియమించడం జరిగినప్పుడు ఆ పని వారానికి పైన నిర్దిష్ట పరచిన వేతనపు రేటులో 75 శాతం మొత్తం చెల్లించాలి. (4) ఎవరైనా పనివారలకు ఇప్పుడు నిర్దిష్ట పరచిన రేటుకంటే ఎక్కువ వేతనం లభిస్తున్నట్లయితే వారు పూర్వపు వేతనాన్నే పొందుతూ ఉండగలరు. (5) స్త్రీలకు పురుషులలో సమానంగా వేతనాలు చెల్లించాలి

కుటుంబ నియంత్రణ పథకంక్రింద మిషన్ ఆస్పత్రులకు సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

భారతదేశంలో క్రిస్టియన్ వైద్య సంఘం శాఖలూకు కొన్ని సంస్థలకు, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు పరచడానికిగా ఆర్థికసహాయం యివ్వడానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ, నగరాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించినది. అయితే ఈ సందర్భంలో కొన్ని మరతులను కూడా సూచిస్తారు.

కుటుంబ నియంత్రణకు సంబంధించి క్రిస్టియన్ ఆసుపత్రులలో కేసుల సంఖ్యను పరించి వాటికి ఆర్థిక సహాయాన్ని నిర్ణయిస్తారు. లూప్ అమర్చినందుకు కేసు ఒకటికి 11 రూపాయలు చొప్పున. సంతాన నిరోధానికిగాను పురుషునకు శస్త్రచికిత్త చేసినందుకు ఒక్కొక్క కేసుకు 30 రూపాయలు చొప్పున సంతాననిరోధానికి స్త్రీలకు శస్త్ర చికిత్స జరిపినందుకు ఒక్కొక్క కేసుకు 40 రూపాయలు చొప్పున యిస్తారు.

ఈపథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహిస్తారు. నిర్ణీత నిబంధనలు, పద్ధతుల ప్రకారం ఇందుకు కరర భానులు పంపాలి.

కుటుంబ నియంత్రణ పర్యవేక్షణలు సమకూర్చే ఆసుపత్రులను జిల్లా కుటుంబ నియంత్రణ అధికారికిగానీ, లేదా ప్రధాన వైద్య అధికారిగాని తనిఖీ చేస్తారు యేర్పాటన్నీ సక్రమంగా వున్నపుడే ఈ సంస్థకు, ఆర్థిక సహాయం సమకూర్చడానికి ఎంపిక చేస్తారు.

నిధులు లభించకపోతే రాష్ట్రంలో పారిశ్రామిక సుస్థిరతకే ప్రమాదం

ఆర్థిక సహాయావసరాలపై కేంద్రనాయకులను వి.బి. రాజు హెచ్చరించిన సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (యు.ఎన్ ఐ)

తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురియైన ఇంజనీరింగ్ సాంకేతికేతర పరిశ్రమదిని వేల సంఖ్యలో రిట్రెంచ్ చేయవలసి వచ్చిన పరిస్థితిలో కేంద్రం నుండి గణనీయమైన ఆర్థిక సహాయం పొందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యత్నాలు ప్రారంభించింది.

రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్ర మార్గాలపై ప్రధానితోటి ఉపప్రధానితోటి ప్లానింగ్ కమిషన్ సభ్యులతోటి రెవెన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు పలు సార్లు చర్చలు జరిపారు.

రాష్ట్ర పరిస్థితిని పరిగణ అర్థం చేసుకొని కేంద్రం తగు విధంగా నిధులు మంజూరు చేయకపోతే పారిశ్రామిక అనుమతులు నిర్మించుకున్న పాత్రికి పడికిను వృథాగా కోల్పోవలసి వస్తుందని వేడుకొన్నారు ప్రతిభా విలేకరులతో ప్రసంగిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు చెప్పారు.

50 కోట్ల రూపాయల వ్యయ పరిమితితో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల 1965-66లో 105 కోట్ల వ్యయ పరిమితి మేరకు పెరిగింది. ఆ స్థాయిలో ఉన్నట్లువంటి పరిశ్రమల పథకాలను అమలు పరచడానికి అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించుకొన్నది. తిరిగి 1966 67లో ఆర్థిక సంక్షోభానికిగురియై వార్షిక ప్రణాళిక వ్యయపరిమితిని 57 కోట్ల రూపాయలమేరకు తగ్గించుకోవడం జరిగింది. ప్రణాళిక పెట్టుబడి 1968-69లో 37 కోట్లకు తగ్గనున్నదని ఆయన వివరించారు.

ప్రణాళిక వ్యయపరిమితినిఅవిరళంగా తగ్గించడం, అభివృద్ధి కార్యక్రమాలు, కుంటువడడంవల్ల రాష్ట్రంలో రాజకీయ సుస్థిరతకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నదని కేంద్ర నాయకులను శ్రీ వి.బి. రాజు హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ వి.బి. రాజు చర్చ జరిపిన అంశాలపై తిరిగి ఈ వారం ఉత్తరార్థంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు వచ్చినప్పుడు చర్చలు జరుపుతారు.

లోటుబారీ దవ్య విధానాన్ని అనుసరించవలసి వచ్చినా వార్షిక ప్రణాళిక వ్యయపరిమితి 57 కోట్ల రూపాయలకు తగ్గకుండానన్నా చూడలనీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ కోరుతున్నది. లేనిపక్షంలో భారీ ఎత్తున జీవర్ డాప్టు చేయవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

ఇంజనీర్లు నిరుద్యోగ వాతావరణ పరిస్థితి తీవ్ర రూపం దాల్చినదని శ్రీ వి.బి. రాజు చెప్పారు. వివిధ ప్రాజెక్టులలో ఉన్న ఆరు వేల మంది ఇంజనీర్లలో 2940 మందిని ఇప్పటికే రిట్రెంచ్ చేయడం జరిగింది. ఇంకా ఉద్యోగాలలో ఉన్న వారిలో కూడా అధిక భాగం ఆ చర్యకు గురి కావచ్చు. దానికితోడు ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్, డిప్లొమా తరగతులు పాస్ అయి మూడువేలమందివరకు పట్టభద్రులు, డిప్లొమా పొందినవారూ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తుంటారు దానితో పరిస్థితి మరింత విషమిస్తుందని ఆయన చెప్పారు.

ఇంజనీరు నిరుద్యోగులయే పరిస్థితిని నివారించటం కోసం ఇంజనీర్లతోకూడిన సాంకేతికసంస్థ నొకదానిని ప్రతి రాష్ట్రంలో ఏర్పాటుచేసి నిర్మాణ కార్యక్రమాలన్నిటిని కంటాక్టులు బదులు ఆసంస్థకిఅప్పగించాలని కేంద్రానికి శ్రీ వి. బి. రాజు సూచించారు.

జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రాజెక్టుల ప్రాధాన్యతను గమనించి రాష్ట్రాలకు ఆర్థికసహాయం అందజేయాలనికూడా ఆంధ్రప్రదేశ్ సూచించింది.

ఉదాహరణకు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే రెండుమూడేళ్ళలో ఆహారోత్పత్తి అధికం చేసుకుని దిగుమతులను తగించుకోవచ్చు.

రాష్ట్రంలోని పన్ని దారావు ఇరిగేషన్ ప్రాజెక్టులేనని వాటి నిర్మాణం పూర్తి అయే వరకూ తగు ఆర్థిక సహాయం లభించవలయాలని కూడా ఆంధ్రప్రభుత్వం సూచించింది.

కళాకారుల బృందాలకు రైల్వేకన్సెషన్ రద్దుపట్ల అకాడమీ విస్మయం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

సంగీత, నృత్య, నాటక బృందాలకు గతంలో ఇస్తున్న రైల్వే కన్సెషన్‌లను ఈ నెల ఒకటవ తేదీనుండి రద్దుచేయడానికి రైల్వే బోరు నిర్ణయించడంపట్ల ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పి. సూర్యచంద్రరావు విస్మయాన్ని ప్రకటించారు.

ఇదివరకటికంటె ఈ కళాకారులకు ఇతోధిక సౌకర్యాలు కలిగించవలసిన తరుణంలో రైల్వేబోర్డుచేసిన ఈ నిర్ణయం కళాకారుల బృందాలను నిరుత్సాహ పరచడమేగాక సాంస్కృతిక కార్యకలాపాలకు అశనిపాతం వంటిదని ఆయన అన్నారు ఈ నిర్ణయాన్ని మార్చుకుని కన్సెషన్‌లను పునరుద్ధరించనిచో అంతర్ రాష్ట్రీయ సాంస్కృతిక కార్యకలాపాలు కుంటుపడగలవనీ, ఈ కన్సెషన్‌లవలన రైల్వేలకు ఆదాయం ఏ మంత ఎక్కువగా తగ్గిపోదనీ ఆయన అన్నారు.

ఈ విషయంపునరాలోచించి ఈ కళాకారుల బృందాలకు రైల్వే కన్సెషన్‌లను పునరుద్ధరించవలసిందిగా రైల్వే బోర్డుకు కేంద్ర ప్రభుత్వానికి శ్రీ సూర్యచంద్రరావు విజ్ఞప్తి చేశారు. వౌత్సాహిక కళాకారుల బృందాలకు కూడా కన్సెషన్‌లను వర్తింపజేసినవారిని ప్రోత్సాహపరచాలని కూడా ఆయన కోరారు.

విద్యార్థులకు సలహా సంఘాలపై చర్చాగోష్ఠి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

విద్యార్థులకు సలహాలిచ్చే సంఘాలకు సంబంధించిన మూడవ జాతీయసదస్సు ఫిబ్రవరి 21నుండి 24వ తేదీవరకు అహమ్మదాబాద్‌లో జరుగుతుంది. విద్యార్థులకు సలహాలిచ్చే సర్వీసులను యేర్పాటుచేయటంలో ప్రాంతీయ ప్రాతిపదిక మీద రాష్ట్రప్రభుత్వాలతోనూ విశ్వవిద్యాలయాలతోను సహకరించే విషయాలతో కూడా అనేక విషయాలపై ఈ సదస్సులో చర్చిస్తారు.

విశ్వవిద్యాలయాలు, రాష్ట్రప్రభుత్వాలనుండి సుమారు 50 మంది ప్రతినిధులు దీనిలో పాల్గొంటారని అనుకుంటున్నారు విద్య, స్కాలర్‌షిప్పులు ఇతర సౌకర్యాలు మొదలైన వాటి విషయంలో ప్రస్తుత పద్ధతుల గురించి ప్రసంగించటానికి మన దేశంలో విద్యావేత్తలను విదేశాల విద్యావేత్తలను, ఆహ్వానించారు.

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విద్యారంగం విషయాలతో సంబంధమున్న వారికి. విద్యార్థుల సంక్షేమ విషయాలతో సంబంధమున్న ఇతరులకు కూడా ఈ సదస్సు ఉత్సాహకరంగా ఉంటుంది.

ప్రణాళికపై ఏప్రిల్‌లో జాతీయాభివృద్ధి మండలి చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

వచ్చే ఏప్రిల్‌లో జాతీయాభివృద్ధి మండలి 25వ సమావేశం జరుగుతుంది 1969-74 వరకు అమలు జరిగే చతుర్థ పంచవర్ష ప్రణాళిక స్వరూపాన్ని ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈమండలి అమోదం నిమిత్తం చతుర్థ ప్రణాళికకు స్థూల స్వరూపం కల్పిస్తున్నారు ఈనెల ఆఖరులో ప్రధాన కార్యదర్శులు ఆర్థిక, ప్రణాళిక వ్యవహారాలశాఖల కార్యదర్శుల సమావేశం జరుగుతుందని అనుకొంటున్నారు. రాష్ట్రప్రతినిధులతో చతుర్థ పంచవర్ష ప్రణాళిక ఎన్నటిలోగా రూపొందించవలసి ఉన్నదని చర్చిస్తారు.

వివాహం

శ్రీ ఆచంట లక్ష్మీనరసింహంగారి కనిష్ఠ కుమారుడు చి॥బాపిరాజు ఎం.ఏ (సింగరేణి గనుల ఉద్యోగి)కును, శ్రీమతి రాజురామకృష్ణారావుగారి కనిష్ఠపుత్రి సౌ॥ ఇందిరాదేవి బి.ఎస్.సి.కిని ఈనెల 16వతేదీ ఉదయం పాలాజీపవనంలో వివాహం జరిగింది.

శ్రీ ప్రభాకర్జీ, శ్రీ పల్లెర్లపాము మంతరావు, శ్రీ కోదాటి జానకీరావు శ్రీ ఎస్.ఎన్ ఆచంట, ఐ.ఎ.ఎస్ శ్రీదివి కొండయ్యచౌదరి ప్రభృతులైన ప్రముఖులు వేలకొలు విచ్చేసి, వధూవరులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ఎం.ఎల్.ఏ. క్వార్టర్లలో ఇతరుల నివాసం

తక్షణం తొలగించాలని అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

శాసన సభ్యులకు కేటాయించినపరిశీలనగృహాలలో వేరే వారు ఉంటున్న పరిస్థితిపై నేడు అసెంబ్లీలో సభ్యులు తీవ్రంగా ఆగ్రహావేశాలు వెల్లడించేసారు.

శాసనసభ సమావేశాలు జరిగే రోజులలో బస చేయడానికి వసతిలేక చాలామంది సభ్యులు ఇబ్బంది పడుతున్నందున క్వార్టర్లలో ఉన్న ఇతరులను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవాలని ప్రతిపక్ష సభ్యులుగట్టిగా కోరారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి ఆచరణ యోగ్యమైన పద్ధతిని అన్వేషించే నిమిత్తం శాసన సభలోని వివిధ పార్టీల నాయకుల సమావేశాన్ని స్పీకరు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఏర్పాటు చేసారు. ఈ సమస్యకు సంబంధించి శ్రీ జి. రత్నప్రభాపతి (డెమొక్రటిక్ ఫ్రంట్) తెచ్చిన వాయిదా తీర్మానానికిఅనుమతి ఇవ్వడమా అనే అంశంపై 45నిమిషాల సేపు వాదోపవాదాలు సాగిన అనంతరం స్పీకరు అనుమతి నిరాకరించారు.

నలభై క్వార్టర్లలో ఇతరులు నివసిస్తున్నారని తన దృష్టికి కొనిరావడమైనదనీ, జరిమానాకింద అద్దె వసూలుకు పదరు సభ్యులకు నోటీసులు కూడా జారీ చేసామని స్పీకరు అంతకు ముందు చెప్పారు. అయితే తమకు కేటాయించిన క్వార్టర్లలో వేరేవాళ్లు ఎవ్వరూ లేరని సభ్యులు చెప్పినపుడు వారిమాటలను నమ్మకపోవడం తనకు అసాధ్యమైనట్లు చెప్పారు.

సభ్యులు తమ బాధ్యతలను గుర్తించాలని శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేసారు

తమ పార్టీకి చెందిన సభ్యులెవ్వరూ తమ క్వార్టర్లలో బయటివారు ఉండడానికి అనుమతించకుండా అయాపార్టీ వాయకులు బాధ్యత వహించాలని శ్రీ టి. జాగిరెడ్డి (అతి కమ్యూ) సూచించారు.

ఈ చెడ్డదని తొలగించడానికి ఒక మార్గం అన్వేషించాలని శ్రీ రత్నప్రభాపతితోరుతూ బయటివారు క్వార్టరలో ఉండడానికి అనుమతిస్తున్నారనడానికి తనవద్ద సాక్ష్యాధారాలు లేకపోలేదన్ని ఉన్నాయని చెప్పారు.

కుటుంబ నియంత్రణ అమలుకుఅవసరమైతే శాసనం ద్వారా చర్య

మంత్రి పి. వి. నరసింహారావు ప్రకటన

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయించుకొనడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకురాకపోతే ప్రభుత్వం కుటుంబనియంత్రణ పథకాన్ని నిర్బంధంగా అమలుజరపడానికి తగు చర్యలు గైకొంటుందని ఈ సందర్భంలో ఒక శాసనం తీసుకొని రావడానికి కూడా వెనుకాడదని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖలమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఇక్కడ స్పష్టంచేసారు.

నగరపాలిను సిబ్బందితోసం ఇక్కడ ఏర్పాటైన కుటుంబనియంత్రణ శిబిరాన్ని రాష్ట్రమంత్రి శ్రీ పి. వి నరసింహారావు గత రాత్రి ప్రారంభిసూ పై విషయాన్ని తెలియచేసారు. అలాంటి పరిస్థితి ఏర్పడరాదని ప్రజలు తమస్థితి గతులను గుర్తించి తమకు చిన్నకుటుంబాలు ఉండాలన్న విషయాన్ని వారే గహించాలని తెలిసున్నామన్నారు.

సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయించుకొనడానికి ముందుకు వచ్చే వారికికల్పిస్తున్న సౌకర్యాలకన్నెపన్నలు రదుచేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ దృష్టిలో లేదని ఆయన ప్రకటించారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వోద్యోగులకు లోగడ కల్పించిన సౌకర్యాలు కన్సెషన్లు రద్దు చేయడానికి నిర్ణయం గైకొన్నవన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ఉద్దేశం ప్రస్తుతానికి) లేదని మంత్రి తెలిపారు.

ప్రణాళిక రచనా సంఘ సభ్యులు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని కూడ మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చకుండా పెద్దపొరపాటు చేసారని అన్నారు.

భగవంతునికి మతాన్ని కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని ముడిపెట్టవద్దని ప్రజలను కోరారాయన.

కుటుంబ నియంత్రణ అమలువల్ల ఏ మతానికి అపచారంజరుగదని ఆయన అన్నారు. కుటుంబ నియంత్రణ కేవలం ఆర్థిక అవసరాలకు సంబంధించినదని మన కోసం. దేశంకోసం దీనిని విధిగాపాటించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

ఇక్కడకన్న మిన్నగా పాకిస్తాన్‌లో కుటుంబ నియంత్రణ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నదన్నారు.1970వ సంవత్సరం నాటికి తమ దేశంలోని ప్రతి కుటుంబం ఈకార్యక్రమం అనుసరించాలన్న ఉద్దేశంతో పాకిస్తాన్ అధికారులు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలో ఈ లక్ష్యాన్ని సాధించడానికి అనేకు సంవత్సరాలు పడుతుందన్నారు. అమెరికాలోకూడ కుటుంబ నియంత్రణ కార్యక్రమం ప్రోత్సాహకరంగా కొనసాగుతున్నదని మంత్రి తెలిపారు.

సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయించుకొనడానికి ఐచ్ఛికంగా ముందుకు వచ్చిన ప్రతి పోలీసు ఉద్యోగికి పోలీసు నిధులనుండి మూడు రూపాయలు ఇవ్వడమవుతుందని పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్ తెలియచేసారు. ఆపరేషన్ చేయించుకొన్న పోలీసు ఉద్యోగికి మొత్తం 20 రూపాయలు ముడుతాయన్నారు.

కుటుంబ నియంత్రణ శిబిరం ప్రారంభోత్సవ సభకు వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఐ. భూషణరావు అధ్యక్షత వహించారు. సభలో ఉస్మానియా ఆస్పత్రి ఆర్. యం. వో. డాక్టర్ యూసుఫీ మీర్జా కూడ ప్రసంగించారు.

అద్దెకు

బారాయణగూడ-చిక్కడపల్లి మెయిన్‌రోడ్‌పైన కొత్తగా తాజా ప్రక్కన 1400 చ.అడుగుల విస్తీర్ణంగల ఒక పోర్షన్ అద్దెకు లభిస్తుంది. హోటల్, బార్ లేదా బోర్డింగులకు తగియున్నది.

సంప్రదించండి:
మీరజ్ సంఘి
3-6-780/22 విధి నెం: 14
హిమాయత్‌నగర్ - హైదరాబాద్
(అర్ - 5587)

దక్షిణ మధ్యరైల్వే టెండర్ నోటీస్

విజయవాడ, రాజమండ్రి, కాజీపేట దక్షిణ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్లలో రైల్వేశాఖ యాజమాన్యంక్రింద నిర్వహిస్తున్న క్యాటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్లకు 1-4-68 నుండి ఒక సంవత్సరం కాలం క్లోజ్డ్ టెండరు పద్ధతి ద్వారా చేయుటకు, దక్షిణ మధ్యరైల్వే సమ్మతిన భారతాధ్యక్షుని తరపున దిగువ తెల్పినవారు 14-3-68 మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీల్డు టెండరు కోరుచున్నారు.

సరళనిబంధనలు, షరతులతోగల టెండరుఫారాలు దిగువ తెల్పినవారి కార్యాలయం. క్యాటరింగ్ సెక్షన్, ఎస్.టి.జాన్స్‌రోడ్, సికింద్రాబాద్-25 నుండి 8-3-68 మధ్యాహ్నం 3-00 గంటలవరకు. టెండరు ఫారములు కరీదు (వాపసు యివ్వనిది) రు: 5-18 చెల్లించి పొందవచ్చును. ధరావతు పైకం రు: 450/- నగదు: చీఫ్ క్యాషియర్ దక్షిణ మధ్యరైల్వే. సికింద్రాబాద్ నందు 12-3-68 మధ్యాహ్నం 3-00గంటలలోపు చెల్లించి సదరు రసీదును టెండరుకు జతపరుచవలెను.

టెండర్లు 16-3-68 ఉదయం 11-00 గంటలకు తెరుస్తారు. ఆ సమయంలో టెండర్లు పంపిన వారు హాజరుకావచ్చును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
సికింద్రాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమల శాఖ

అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం
(ఉపాధిల్పనా పథకాలు)
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్:హైదరాబాద్

టెండర్ నోటీస్

నెం: 269/ఇ ఎస్ ఐ/68

అగ్రిమెంట్ బాండు వ్రాసియిచ్చిన తేదీనుండి ఒకసంవత్సరంకాలం కంట్

AAHAT
ఫోన్ : 32647
నేడే చూడండి!
ఐయాన్ ఫ్లేమింగ్స్
"FROM 007 WITH LOVE"
(టెక్నికలర్)
సెన్ కనేరి, డానియలా బినాచి :
వయోజనులకు మాత్రమే
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

2 రోజులు మాత్రమే

జమరుడ్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు. అనగా ఆట ప్రారంభించే వేళలు
2-30, 6-30, 10-00
— విజయ రికార్డ్

నేడే చూడండి

కమల్ అలంకార్
హైద్రాబాద్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు:
2-30, 6-00, 9-30
రామా లక్ష్మి
వరంగల్ రామవరం

180వ సంయుక్త రోజు

బసంత్ - హైద్రాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ప్రభాత్ - కమ్మంమెట్

నేడే చూడండి

రీగల్ ప్యారడైజ్
ఖైరతాబాద్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2 గం. 6.00 9-30
లక్ష్మి బాన్కర్
వరంగల్ నల్గొండ

పెద్ద జిల్లాలలో హిందీవ్యతిరేక ఆందోళన విరమణ

హైదరాబాదు ఫిబ్రవరి 20 (పి.టి.ఐ.)

ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాలలో విద్యార్థులు హిందీ వ్యతిరేకాందోళన విరమించి నిన్నటినుండి తరగతులకు తిరిగి హాజరు అవుతున్నట్లు నేడిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అయితే కర్నూలు, అనంతపురం జిల్లాలలో కొన్నిచోట ఇంకా సమ్మె జరుగుతూనే ఉన్నట్లు ఈ వార్తలు తెలుపుతున్నాయి. 144 సెక్షన్ ప్రకారం నిషేధాజ్ఞల అమలు ఫిబ్రవరి 24వ తేదీ వరకు పొడిగించారు.

ఖమ్మంలో కాలేజీ పాఠశాలల విద్యార్థులందరూ ప్రజలందరూ సమావేశం ఏర్పాటు చేసి నిరసనగా విద్యార్థులు సమ్మె ప్రారంభించారు. విద్యుత్ ప్రసారాలతో కూడిన వైజ్ఞానిక ప్రయోగశాల ఏర్పాటు చేయాలని కూడా వారు కోరుతున్నారు.

ఫిబ్రవరి 22నుండి తరగతులనుహాజరు కావాలని విద్యార్థులందరికీ విజ్ఞప్తి చేయాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ కార్యవర్గ సమితి నేడు నిర్ణయించినట్లు తిరుపతి నుండి పి.టి.ఐ విలేకరి జానుతున్నారు.

భాషా పరిజ్ఞానానికి రాష్ట్రీయ సంస్థగా కొనసాగే నిర్ణయం పట్ల ఈ కార్యాచరణ సమితి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినది.

విద్యార్థులోకం శాంతి దృష్ట్యా ఆందోళన కార్యక్రమం విరమించినట్లు త్వరలోనే పంచాయితీ కరమైన విధానాన్ని రూపొందించకపోతే తిరిగి ప్రారంభించనున్నట్లు ఈ సమితి చేసిన తీర్మానం తెలుపుతున్నది.

కోయంబతూరులో పికెటింగ్

కోయంబతూరు:

హిందీకి వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్న విద్యార్థులు పికెటింగ్ చేసిన ఫలితంగా ముగ్గురు ప్రధాన పోస్టాఫీసులలో సుమారు 60 శాతం ఉత్తరాలు బట్వాడా కాలేదని యు.ఎన్.ఐ వార్తా సంస్థ తెలుపుతున్నది.

తమిళనాడు విద్యార్థుల హిందీ వ్యతిరేకోందోళనకు సంఘీభావంగా తూత్తుకుడి జిల్లాలో అధ్యాపకులు ఇక్కడి ఆందోళన ప్రారంభమైనప్పటి నుండి రెండురోజులయినది.

నిన్న ఐదుగురు విద్యార్థులు రాజ్యాంగంలోని 17వ ఆర్టికిల్ ప్రతులను బహిరంగంగా దహనం చేశారు.

పట్టణంలోని జనజీవితం, హైస్కూళ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి.

అవాంఛనీయ సంఘటనలేవీ జరగలేదని తెలుస్తున్నది.

'జాతీయ పతాకాన్ని కించపరిస్తే తీవ్రచర్య'

మైసూర్ విద్యామంత్రి హెచ్చరిక

బెంగుళూరు, ఫిబ్రవరి 20 యుఎన్ఐ

జాతీయపతాకాన్ని ఎవరూ కించపరిచినా హిందీలేదని మైసూర్ విద్యామంత్రి శ్రీ కె.వి. శంకర్ గౌడ నేడు కౌన్సిల్‌లో హెచ్చరించారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో మర్కారి పాఠశాలల ఎన్.సి.సి. దళం జాతీయ పతాకానికి వందనం సమర్పించి నిరాకరించినమాట కాస్త నిజమేనా అని ఒకసభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

ఆ సంఘటన జరిగినమాట వాస్తవమేనని, దానిపై దర్యాప్తు సాగుతున్నదనీ మంత్రి చెప్పారు. ఇకముందు అటువంటి సంఘటనలు జరగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అమ్మోనియా దిగుమతి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పిటిఐ)

కొన్ని ఎరువుల ఉత్పత్తికి గాను అమ్మోనియా దిగుమతికి అనుమతి ఇచ్చాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినది.

భవిష్యత్తులో ఎరువులఉత్పత్తి అవసరమైనంతగా దేశంలో కాపా లభించకపోవచ్చు గనుక ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని గైకొన్నది.

కువైటునుండి తప్పించుకొనివేగంధకం అమ్మోనియాలతో మహారాష్ట్రలోఎరువుల కర్మాగారం నెలకొల్పడానికిగాను కొంకాయి సంస్థ ధర్మాబాదీ మొరార్జీ కంపెనీ సమర్పించిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించినది. కువైట్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ అనే కంపెనీ సహకారంతో ఈ కర్మాగారం యేటా ఐదు లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్ఫేటు ఉత్పత్తి చేస్తుంది.

పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో పై విషయం తెలియజేశారు.

ఉత్తర రామేశ్వరంలో శివపంచాక్షరీనామ సప్తాహం

పాడేనగర్, ఫిబ్రవరి 20

పాడేనగర్ కాలూకా ఉత్తర రామేశ్వరం గ్రామంలో నేడు ప్రారంభమైన శ్రీ శివపంచాక్షరీనామ సప్తాహం ఈ నెల 27వ తేదీ వరకు జరుగుతుంది. మలయాళ స్వాములవారి ప్రియశిష్యులు యాజ్ఞవల్క్య శర్మగారు అధ్యక్షులు శ్రీ సర్వేశ్వరానందస్వాముల వారి ఆధ్వర్యాన ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంలో నిత్యం ఉదయం హోమం, మృత్యుంజయ మంత్ర జపము, గీతాపారాయణ స్వామివారి ప్రవచనములు, రుద్రాభిషేకము విశ్వార్చన సాయంత్రం రామనంకీర్తన ఉపన్యాసములు జరుగుతాయి.

సేడు, రేపు ఉదయం 11.00 గంటల ఆటలు

కత్తి పట్టిన రైతు

(తెలుగు)

ఎమ్. టి. రామచంద్రన్, ఇంటియారీ పద్మిని, రాజసులోచన తదితరులు

కల్పన

సచ్చేవారంలో 'విషమాయ'

ఉస్మానియా సిబ్బంది సమ్మె ఉదంతంపై కౌన్సిల్‌లో ప్రస్తావన

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (పి.ఎన్.ఎస్)

శాసన మండలిలో నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ యస్. రామకృష్ణయ్య అడిగిన ఒక ప్రశ్నపై 1968లో కొనసాగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకులు విద్యార్థుల సమ్మెకు వ్యవహారం ప్రస్తావనకు వచ్చింది.

విద్యామంత్రి శ్రీ టి.వి. రామారావు మాట్లాడుతూ ఉస్మానియా అధ్యాపకులు విద్యార్థులు సమ్మెను విరమించిన మాట యథార్థమని అయితే వారు సమ్మెను విరమించడానికిగల కారణాలు తెలియవని అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ కొత్త వైస్ ఛాన్సలర్ నియామకం సందర్భంగా ఈ సమ్మె జరిగినట్టు ఆయన తలిపారు.

ఎరువులు మరీదులేని వాటిని పి.పి.సి చేయడానికి రజర్వు బ్యాంకు ఇచ్చిన పదకొండు కోట్ల రూపాయలను రాష్ట్ర సహకార బ్యాంకు పూర్తిగా వినియోగించుకొన్నదా అని శ్రీ వె. వి. కృష్ణ అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కె విజయభాస్కర రెడ్డి జవాబు చెబుతూ రిజర్వు బ్యాంకు రాష్ట్ర సహకార బ్యాంకు కన్నా ముందుగా చేసిన పదకొండు కోట్ల రూపాయలను పి.పి.సి నిమిత్తం ఈ జిల్లాకు సహకార బ్యాంకులకు ఇవ్వడమైనదన్నారు

ఏలూరులోని జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకుకు కోటి 50 లక్షలు విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు కోటిరూపాయలు, గుంటూరు జిల్లా సహకార బ్యాంకుకు 90 లక్షల రూపాయలు నిజానికిచాలా కొ-ఆపరేటివ్ బ్యాంకులకు 65 లక్షలు కర్నూలు సహకార బ్యాంకుకు 40 లక్షలు కాకినాడ సహకార బ్యాంకుకు 65 లక్షలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ మొత్తం ప్రభుత్వ ఖాతాలో అమకట్టడమైనదన్నారాయన.

ప్రస్తుతం 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు సమగ్ర పాఠ్యప్రణాళిక అమలుపరిచి రెండు భాగాలలోను తెలుగు బోధనకు అవకాశంకలదని విద్యామంత్రి శ్రీ టి. వి. రామారావు శ్రీ కూర్మాచార్యులుకు తెలిపారు.

వైద్యకళాశాలలకు నిధుల కేటాయింపునకై ప్రత్యేక సంస్థ

రాజ్యసభలో పలువురి అభ్యర్థన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 (యు.ఎన్.ఐ)

వైద్య విద్యా సంస్థలకు నిధుల కేటాయింపు నిమిత్తం విశ్వవిద్యాలయాల విరాళాల సంఘ రీతిలో ఒక చట్టబద్ధమైన ఒక సంస్థను ఏర్పాటు చేయాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు కోరారు.

విశ్వవిద్యాలయాలలోటి రాష్ట్రీకరణ కళాశాలలోటి సంస్థలకు నిధుల మీదనే అటువంటి చర్యగైకొనడం సాధ్యమని ఆరోగ్యశాఖ ఉప మంత్రి శ్రీ కె. ఎస్. మూర్తి చెప్పారు. విశ్వవిద్యాలయాలకు అనుబంధమై ఉన్న వైద్య కళాశాలలకు విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం నిధులు కేటాయిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

ఆవిషయంలో మొదలియార్ కమిటీ సిఫార్సులను పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

వైద్యకళాశాలలో డబ్బు కట్టి ప్రవేశం లభించే చేసుకొంటున్నారనే మాట అబద్ధమని పలువురు సభ్యులని ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

గోతులచున్న విమర్శ

(1వ పేజీ తరువాయి)

అతకలేకపోతే కారణం, కాని మార్పు వయత్నం వల్ల కాదు.

బుబ్బ అప్పారావు (డెప్యూటీ స్పీకర్) ప్రభుత్వాలు కూలిపోతున్నాయి.

ముఖ్యమంత్రి ఒకటి అరపోయినా మళ్లీ వస్తున్నాయి.

లచ్చన్న: ప్రభుత్వం డబ్బు ఒక దమ్మిడీ ఖర్చుకాలేదన్నారు కానిలెక్కచెబుతారా? హోటలువారికి ఎక్కువ ధరలకు అమ్మారని విద్యార్థులు పరిహరించాలేదా?

ముఖ్యమంత్రి ఇక్కడ లచ్చన్నగారు ఇలా ఆరోపిస్తారని, హైటెక్ హోటలు స్థాపిస్తాయని మనకు తెలుసు పెమొక ప్రత్యేక ధరకు ఆహార పదార్థాలమకొని పరిహరించాం.

లచ్చన్న: ఆ ప్రత్యేకమైన ధర ఏమిటో తెలుపుతారా?

ఇక బడ్జెటు సంగతి: బడ్జెటు ప్రవేశపెట్టడానికి రెండు రోజులముందే పద్దు బిల్లులను ప్రవేశపెట్టడమెక్కడైనా ఉందా? బ్రహ్మానందరెడ్డిగారు చాలా మంచివారు కాత్తి పద్దులు లేకుండా బడ్జెటు ప్రవేశపెట్టారని కీర్తి పొందదానికా?

ముఖ్యమంత్రి కారణం అదివరకే మనవి చేశాను బడ్జెటు సందర్భంలో చాలా చర్చ లేమి చేయనివ్వరు. ఆ తరువాతేమో పవిత్రరాత్రిమవుతుంది.

లచ్చన్న: అలాంటిఇబ్బంది రాకుండా ఉండాలంటే సుపరిపాలనా రాజకీయాల కారణంగా తొమ్మిది మాసాలచాలా శాసన సభా సమయం చేశం జరగని అలవాటు మీరు మానుకోవాలి.

"ఎం. టి. రాజు కమిటీ సిఫార్సుల నమలుచేస్తున్నారు. అవి అమలైన అనంతరం పదోయితీనమితులు. జి.పి. ఎదుకు. మీ ముఖా రాజకీయాలు పాగించడానికేనా? సమలు చేయడానికి నిధులు లేనంటారు మద్యనిషేధం రద్దు చేయమంటే 'పాతపాట' అంటారు. మీ నిజలింగప్పగారిచే అనుసరించరాదా? నిషేధం తొలగించిన తరువాత, ఆయనకు "సమోపమ" వచ్చింది. మీకు "ప్రమోపమ" కావాలికదా!

"ఒరిస్సాలో మద్యంమీద నిషేధం తొలగిస్తారు భూమిశిస్తు రద్దుచేశారు సంక్షేమాయతిలపై సమ్మెలు పోయాయి. బిజూపట్నాయక్ గారు వదిలిపోయినట్టర (రాష్ట్రాలను చెలి ఇచారు.

"మీకు పిరిత తక్కపోతే వి. వి. రాజుగారిని కెలుపనిగ్గుబరిస్తా వంటి వచ్చు"

"సచివాలయంలో కార్యదర్శుల సంఖ్య హెచ్చుతున్నది. చిన్న ఉద్యోగాలు రద్దు అవుతున్నాయి. ఎగుమతులు కూడా ప్రత్యేక మంత్రిని కార్యదర్శినీ పెట్టినతరువాత తరతరాలుగా ఎగుమతవుతున్న ఆంధ్రదేశ మిర్చి మాత్రక్కర్చు లేదన్నారు నీహారశంకారు. మనకున్న ప్రతిష్ఠ ఇది!

"అప్పుచేసుకొని పప్పుకూడుతినడం మనకు సంప్రదాయమైపోయింది. అప్పు లేవు కనుక ప్రదాళ్ళ లేదు. ప్రతిక్షణం బాగుంటే బాలుగేళ్ల తరువాత బాల్పవ ప్రదాళ్ళ వస్తుందట. ప్రదాళ్ళలు వద్దని మేమంటే గగోలుపెట్టారు. కాని ఏమైంది రోజున?

"ప్రభుత్వ స్థాయిలో జరుగుతున్న వృథాఖర్చు, దుబారా తగ్గించండి, అధిక పన్నుల భారాన్ని తొలగించండి. పెరిగిపోతున్న నిరుద్యోగం, ధరలు, లేమి తొలగాలంటే మీ ఆర్థిక విధానాలు మారాలి."

"ఎవరైనా ప్రాజెక్టులు కావాలంటే ముందు డబ్బు కట్టండి అని నిజాలెడ్డిగారు ప్రకటించారు. ఎంత ముందు పాలంలో పడిందో చూడండి ఇదంతా మిమ్మల్ని మంత్రులను చేసిందే? ప్రజలు విరాళాలిచ్చేవే పనులు చేస్తున్నాయితే మీరెందుకు? విలాసాలా?

నిటి పారుదల

"కాళ్ళా నంగళ పెళ్ళి బాగా ర్జ వ సాగర్ ప్రాజెక్టును జాతీయ పథకంగా కేంద్రం కాని చేపట్టులు కానినిర్మాణం పూర్తిచేయడానికి అవసరమైన నిధులు కూడా ఇవ్వడ లేదు."

"మీ ఆహార విధానం మూలంగా ఇక్కడి కౌలుదారులలో బియ్యం రూ 90 అవుతే మనం పండుతున్నదే కేరళలో 80 రూపాయలు మాత్రమే."

"వ్యవసాయ విషయమై నీరు చెప్పిన మాటలవల్ల పేదవాళ్లలో నవ్వులో తెలియదు.

తలసరి ఆదాయం

"1967-68లో తలసరి ఆదాయం 26.4. కాని 1968 68లో 848 4 ఉన్నాలంలో పన్నులు 400 శాతం హెచ్చాయి

"వేల కోట్ల రూపాయలు ఖర్చు అయి కూడా వ్యవసాయోత్పత్తి హెచ్చేబదులు తగ్గుతున్నది.

ఆహారోత్పత్తి గూర్చి, తరువుగూర్చి ప్రభుత్వపు అంచెలన్ని తప్పు. వీటిని ధారం చేసుకొని రూపొందించిన విధానాలు తప్పు కాకుండా ఎలాపోతాయి

"పాఠశాల విద్యకు విద్యకు సంబంధించిన అధ్యాపకుల వేతనాలను హెచ్చించవలసిఉంది. ఇంజనీరింగువిద్యార్థులు తమ భవిష్యత్తు గూర్చి ఆందోళన చెందుతున్నారు. వారి భయాలను తొలగించాలి.

"ఏ భాషను వ్యతిరేకించడం మా ఉద్దేశ్యం కాదు. కాని ఏ భాషను ఎవరి పై వారుద్రుకూడదు. ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం ఈనాడు అత్యంతావశ్యకం. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ గూర్చి జరిగిన ప్రయోగం గుణపాఠం కావాలి. మన భాషను అభివృద్ధి పరచండి. అంతవరకు చేతులు ముడుచుకొని కూర్చోడం ఎందుకు? రాజకీయార్థాలవలంబిస్తే, తీరనిసమస్య తప్పదు

"నాకు ఏదూ పదో మార్కులను విద్యార్థి గనుక ప్రవేశపెట్టడంపోవాలి. స్థిరమైన విధానం లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.

"కొనకబడిన తరగతులవారికి సౌకర్యాలు కల్పించాలి శ్రద్ధవహించాలి.

జవ్వాది లక్ష్మయ్య కాయుడు (కాంగ్రెస్) మద్యపాన నిషేధాన్ని తొలగించాలి శ్రీ నిజలింగప్ప మైసూరులో అప్పుడే తొలగించి పెట్టు ఆదాయాన్ని ప్రభుత్వానికి కల్పించారు. గోదావరిపై బారేజి నిర్మాణానికి పూనుకోవడం, హైస్కూలు విద్యను ఉచితంగా గరపాలని నిర్ణయించడం మొదలైన నిర్ణయాలు మీపక్షమున్నందుకు ప్రభుత్వానికి అభినందనలు.

ఎ. సి. కేశవరావు కాంగ్రెస్ పరిశ్రమాభివృద్ధికి కేటాయింపు చాలినంత లేకపోవడం శోచనీయం. కేంద్రం మన ప్రాంతాలకు నిర్మాణానికి ఉదారంగా గ్రాంటు ఇవ్వాలి. లేదా ఇతరరాష్ట్రాలకు వస్తున్న ఇబ్బందులనే కల్పిస్తే ఇబ్బందులు. నిరుద్యోగ సమస్యవిపరీతంగా హెచ్చుతున్నది. ఆరోగ్యాలు. ఉద్యోగుల నియామకంలో పారదర్శకతను శ్రీ ఆం. సత్యం [illegible]

హిందీయేతర ప్రజలపై అధికభారం తొలగింపునకు భాషా తీర్మానం సవరణ

తక్షణం చర్యలు గైకొనాలని కేంద్రానికి రాష్ట్ర శాసన సభలలోని ప్రతిపక్ష పారీల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (పిటిఐ)

పార్లమెంటు ఆమోదించిన తీర్మానము ప్రకారం హిందీయేతర రాష్ట్రాల ప్రజలపై పడిన అదనపుభారాన్ని తొలగించడానికి తక్షణ చర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వేటి మధ్యాహ్నం ఇక్కడి రాష్ట్ర అసెంబ్లీలోని పది ప్రతిపక్షపార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.

ఈ సమావేశంలో శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచన్నా శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి.పి. రాఘవాచారి కూడా పాల్గొన్నారు

పార్లమెంటు గత సమావేశంలో భాషా సమస్యపై ఆమోదించిన తీర్మానం ఫలితంగా హిందీయేతర ప్రాంతాలు ప్రజలపై చాలా ఎక్కువ భారం పడినదని అందువల్ల ఆ తీర్మానాన్ని తక్షణంగా సవరించడం ద్వారా ఈ భారాన్ని తొలగించడానికి తక్షణ చర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఈ సమావేశం ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా ఈ సమావేశానికి హాజరైనారు

ఈ సమావేశంలో శ్రీ సి.వి. కృష్ణరావు ఎమ్.ఎల్.ఎ. శ్రీ దివి కొండయ్య చౌదరి ఎమ్.ఎల్.సి. (వై) శ్రీ డి. గోవిందరాజులు ఎమ్.ఎల్.సి. (కమ్యూనిస్టు యూనిటీ సెంటర్) శ్రీ ఎ. మధుసూదనరావు ఎమ్.ఎల్.ఎ (జనసంఘ్) శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) శ్రీ ఆర్. సత్యనారాయణరాజు ఎమ్.ఎల్.ఎ (అ.ప్ర) శ్రీ కాకారావు బాధిత ఎమ్.ఎల్.ఎ. శ్రీ కె. కృష్ణమూర్తి ఎమ్.ఎల్.ఎ (స్వతంత్ర) పాల్గొన్నారు.

రాష్ట్రపతి కలకత్తాదారి

కలకత్తా ఫిబ్రవరి 20 (యుఎన్ఐ)

రాష్ట్రపతిభారీ హులుపై నేడు ఆరోజు పర్యటనకు రెండు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

డమండమ్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం ఇచ్చిన ప్రముఖులలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. జయబెనర్జీ కౌన్సిల్ ఛైర్మన్ సి.కె. గుప్తారాయ్. ఈ సందర్భంగా డి. జి. సి. ఎ. కంట్రోలర్ లెఫ్టినెంట్ జనరల్ మానిక్ షా కలరు. రాష్ట్రపతి విమానాశ్రయం నుండి కారులో రాజ్భవన్‌కు వెళ్ళారు.

కచ్ అవార్డుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన

వివిధ పార్టీల నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

కచ్ అవార్డుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన జరిపాలని ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు నేడు విజ్ఞప్తి చేశారు.

జూపిటర్ రోలింగ్ షట్టర్స్
JUPITER
ROLLING SHUTTERS
హైదరాబాద్ - (ఆం.ప్ర)

పెండ్లికన్న ముందు
పెండ్లి తరువాతనే వారి మీకట్టి వారుమనవల్ల [illegible] ధములైన గుర్తుకొస్తాయి [illegible] మంచి వరకట్నాలు [illegible] 45 [illegible] ఆరోగ్యమును [illegible] కోరుకుంటున్నారా? డా॥ కె.పి.కె (GOVT. REGD.) [illegible] కొత్త యాపిలుమును [illegible] లేదు. [illegible] అవసరము లేదు. [illegible] విద్యుత్ యంత్రములతోపాటు విద్యుత్ అవసరమైనచోట [illegible] ఉపయోగించు [illegible] ఉపయోగించు [illegible]
కుల్దీప్ మెడికల్ హాల్
మోక్షగుండం రోడ్
[illegible]
హైదరాబాద్ ఫోన్: 52287

అదనంగా తరగతులు నిర్వహించాలని స్కూళ్ళ హెడ్మాస్టర్లకు ఆదేశం

ఫీజుహెచ్చింపు వ్యతిరేకాందోళనలో విద్యార్థులకు కలిగిన నష్టం భర్తీకిచర్యలపై మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20

విద్యార్థులు నిర్ణీత కార్యక్రమం ప్రకారం పరీక్షలకు హాజరుకావడానికి వీలుగా అదనంగా తరగతులను నడపాలని సెకండరీ స్కూళ్ళ ప్రధానోపాధ్యాయులకు అదేశాలు జారీచేసినట్టు విద్యాశాఖమంత్రి శ్రీ టి. వి. రామారావు నేడు రాష్ట్ర శాసనసభలో పొవ ధాన తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

విద్యారంగంలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలమధ్య పరిష్కృతవిధానం సమానతా సాధ్యతాన్నిని త్వరితం చేయడానికై ఒక పథకాన్ని రూపొందించామని. ఆ సంఘం సిఫార్సుల ఫలితంగా తెలంగాణా ప్రాంతంలోవిద్యాబోధనా రుసుములు ఆంధ్రప్రాంతానికి సమానంగా పెంచామని ఆయన చెప్పారు

బోధనారుసుముల హెచ్చింపు సమస్యపై తెలంగాణాలోని హైస్కూళ్ళ విద్యార్థులు మునుపెన్నడూ లేనంత పెద్ద ఎత్తున జరిపిన ఆందోళన ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని విద్యాశాఖ మంత్రి దృష్టికి తేగోరుతూ మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి హెచ్. రాజేశ్వరరావు మరో ఐదుగురు సభ్యులు సావధాన తీర్మానం ప్రతిపాదించారు.

బోధనారుసుముల హెచ్చింపువల్ల ప్రభుత్వాన్ని లభించే అదనపు ఆదాయం 20 లక్షలు మాత్రమే గనుక ఈ చర్య తొందరపాటుతో కూడినదని అనవసరమైనదని అని శ్రీ రాజేశ్వరిరావు అన్నారు. మన పొరుగులోనున్న ఇతర రాష్ట్రాలు 12వ తరగతి వరకు విద్యాబోధన ఉచితంగా జరుపుతుండగా, మన రాష్ట్రంలో బోధనా రుసుములు పెంచడం తగినది కాదని ఆయన అన్నారు.

పాఠ్య ప్రణాళికలోని అంశాలను పూర్తిగా బోధించడానికి వీలుగా పరీక్షలను కనీసం 20 రోజులైనా వాయిదా వేయాలనికూడా ఆయన కోరారు.

హెచ్చించిన బోధనా రుసుము సమాన్యులు నిలిపి వేయాలని, అందోళనకారులపై విద్యార్థులపై పెట్టిన కేసులన్నిటినీఉపసంహరించుకోవాలని డా॥ కె.టి. ఎస్. మూర్తి (పి.డి.పి) కోరారు.

కంటోన్మెంట్ సిబ్బంది కోర్కెలనుసానుభూతితో పరిష్కరించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20

అధికారుల నిర్లక్ష్యవైఖరి కారణంగా కంటోన్మెంట్ బోర్డులఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అఖిల భారత కంటోన్మెంట్ బోర్డుల సిబ్బంది సమాఖ్య జనరల్ సెక్రటరీ శ్రీ జె.డి. బక్షీ పేర్కొన ప్రతిపాదనను చేశారు. రెండవ వేతన నిర్ణాయక సంఘం సిఫారసు ప్రకారం కంటోన్మెంట్ సిబ్బంది కేంద్రప్రభుత్వ సిబ్బంది కాకపోయినప్పటికీ రక్షణశాఖ సిబ్బంది పాత్రలైనందున పనిచేస్తున్నారు. కనుక వారి కోర్కెలమనుకూల వ్యాయంగా పరిశీలించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఉద్యోగంలో భర్తీచేసేనియమావళిని. పై ఉద్యోగాలకు ప్రమోషన్ ఇచ్చే పద్ధతులనూ అమలుపరచలేదనీ. కొన్ని రాష్ట్రాలలో జీతంలో కరువుభత్యాన్ని కలపలేదనీ పైద్యపరుపాయాలు ఏర్పాటుచేయలేదనీ శ్రీ బక్షీ అన్నారు.

1937లో రూపొందించిన కంటోన్మెంట్ నియమావళిని సవరించాలనీ, 1952లో సిఫారసుచేసిన కనీస వేతనాలను ఇంతవరకు అమలుపరచలేదనీ కూడా శ్రీ బక్షీ అన్నారు.

కంటోన్మెంట్ నిబంధితమతోర్కెల సాధనకై ఆందోళనలు, సమ్మెలు జరపవలసిన అగత్యం లేకుండా సహృద్భావంతో వాటిని పరిశీలించి అమలుపరచవలసిందని అధికారులకు శ్రీ బక్షీ విజ్ఞప్తి చేశారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మె విరమణకు డి.ఎస్. రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (పి.టి.ఐ.)

వెంటనే సమ్మె విరమించవలసినదని ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులకు ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి విజ్ఞప్తి చేసారు.

చదువు పూర్తిగాగానే ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఇంజనీరింగ్ విద్యార్థుల అభ్యర్థన సమంజసమైనదని ప్రజలు గ్రహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విషయాన్ని ఆలోచిస్తున్నాయి. కాబట్టి కాలాన్ని వృథాచేసే బదులు పరిష్కారమార్గం కోసం హాజరై విద్య [illegible] కాలాలని [illegible] శ్రీ డి. ఎస్. రెడ్డి విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగ సమస్యపరిష్కారం తోలగించునకు భాషా తీర్మానం సవరణ

తక్షణం చర్యలు గైకొనాలని కేంద్రానికి రాష్ట్ర శాసన సభలలోని ప్రతిపక్ష పారీల విజ్ఞప్తి

మీకు కావలసినది పొందండి

1000 రూపాయల బహుమానము

మీరు ఇప్పుడు నిరుత్సాహపడవలసిన పనిలేదు. గడిచిన సమయం లోనూ పవిత్రమైన క్షణాలలోనూ, శుద్ధి చేయబడినది. అత్యద్భుతమైన ఈ ఉంగరాన్ని మీ వేలికి ధరిస్తే ఎంతటి కఠినహృదయుడైనా లేక కఠినాత్మురాలైనా వారు తలిస్తే వారు మీకు వశులైపోతారు. దానిని ఎంత ప్రయత్నించినా దూరమైన ముందు దివిటీ వంటిదే. మీరు ఎవరిని కోరినా లేక ఆతడు/ఆమె ఎంత దూరాన ఉన్నా శక్తిత్రి కాకిబ్యాక్షుండి ప్రభావితులైన మీ ఆజ్ఞలను శిరసావహించడానికి మీ పాదాలవద్ద వచ్చి వాలతారు. మీరు హృదయంలో ఎంచుకున్న కాలుడు/బాలికతో సంబంధం నిశ్చయమవుతుంది. వివాహమవుతుంది. విడ్డులేని వారికి సంతానం కలుగుతుంది. పోయిన వారితో సంభాషించే శక్తి వస్తుంది. మీ పూర్వీకులు దాచిన నిధులు తెలుస్తాయి. లాటరీ టిక్కెట్లపై బాబా ఆశీర్వాదం పరీక్షలలో విజయం సిద్ధిస్తుంది. వ్యాపారంలో మూటికి మూగ పొట్టు లాభం చేకూరుతుంది. చెడు వత్తిళ్లు శాశ్వతంగా మిమ్ము విడిచిపోతాయి. అద్భుతం మిమ్ము వరిస్తుంది. మీ జీవితం సుఖశాంతి పొందాగ్యాలతో నిండుతుంది. పరిపూర్ణ అంగుళీయం రూ. లు 1/94 పైసలే 8 రూపాయలు పైసలే పవర్ ఫుల్ 8 రూపాయల 94 పైసలు. 24 గంటలలోగా పని చేయడం గ్యారంటీ.

సూర్యుడు తూర్పున కాక పశ్చిమాన ఉదయించి సమ్మతేనూ కానీ ఈ అంగుళీయ ప్రభావం [illeg

టి వోలి
రేపే విడుదల

ఆఖరు రోజు:
AGENT FOR H. A. R. M.

6వ సంయుక్త వారం
వాసు స్టుడియోస్
"పుణ్యావతి"

పద్మశ్రీ ఎన్. టి. రామారావు, కృష్ణ కుమారి, సి. ఎల్. నరసింహారావు, పద్మశ్రీ భానుమతి.
దర్శకత్వం: దాదామిరాసి
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
జగత్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ట్రైగన్ పిక్చర్స్ వారి
అసాధ్యుడు
(వ్యక్తిత్వం)
కృష్ణ, కె. ఆర్. విజయ, రామకృష్ణ, ముక్కామల, పాణిశ్రీ
విజయలక్ష్మి అమీర్ పేట హైదరాబాద్ — సెలెక్టు లోలారం — జగత్ సైదాబాద్ హైదరాబాద్
రోజూ 2 ఆటలు: 6-00, 9-30
ప్రభాత్ - నిజామాబాద్ పూర్ణా రిలీజ్

జనరంజకమైన 8వ సంయుక్త వారం
విద్వాన్ యస్. టి. రామారావు నటించిన
"వినోదమే ప్రధానమైన అపూర్వ హాస్యమయ చిత్రం"

రోజూ 4 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రతివారిని అర్షిస్తున్న ప్రముఖ సన్నివేశాలుగల చిత్రం
కుటుంబంతో చూడండి!
శ్రీ ప్రొడక్షన్స్ వారి
పాలమనసులు
నిర్మాత: S. శివరామరాయణ. దర్శకత్వం: వి. నిర్మల
రాజశ్రీ, శివాజీ

జమున, హరనాథ్, గుమ్మడి, చలం, పండరీబాయి, రమాప్రభ, డా॥ రమేష్, రావికొండలరావు, చాయాదేవి, మిక్కిలినేని.
ప్రభాత్ - హైదరాబాద్ మనోహర్ - సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ఆటల వేళలలో మాత్రమే అడ్వాన్స్ బుకింగ్
రాజరాజేశ్వరి - వరంగల్

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher K. R. Nandagopal L.M.E.K. Editor: Gora Sastry

మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వోద్యోగుల సమ్మె ప్రారంభం

భోపాల్ ఫిబ్రవరి 20 (పి. టి. ఐ)

మధ్యప్రదేశ్‌లో వారు గెజిటెడ్ ఉద్యోగులు నేడు పనిమానివేసి ప్రదర్శనలు జరిపిన కారణంగా రాష్ట్ర శాసనసభ చర్చలను వాయిదా వేశారు శాసనసభ సిబ్బంది కూడా ఈ సమ్మెలో చేరారు.

ఈ సమ్మె వేటినుండి ఎదురోజులు జరగనుంది. కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం కావాలని ఈ ఉద్యోగులు కోరుతున్నారు.

రాజధానినగరంలోనూ, జిల్లాలలోనూ ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయినట్లు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అరవింద ఆశ్రమ విశేషాలపై రేడియో ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

పుదుచ్చేరిలోని శ్రీ అరవింద ఆశ్రమ విశేషాలు వివరిస్తూ ఈ నెల 21వ తేదీ రాత్రి 9-45 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 'ఏ' నుండి ఇంగ్లీషులో ప్రత్యేక కార్యక్రమం ప్రసారం అవుతుంది.

దేశభక్తుడు తత్త్వవేత్త అయిన శ్రీ అరవింద మహర్షి 1930 ప్రాంతాలలో పుదుచ్చేరిలో ఈ ఆశ్రమం స్థాపించారు. ఈ ఆశ్రమం క్రమక్రమంగా పెరిగి పెద్దదై ఈ నాడు ప్రపంచంలో వివిధ ప్రాంతాలనుంచి విచ్చిన 1800 మంది యోగ సాధకుల నిలయంగా రూపొందినది. అరవిందుని ప్రబోధాలపట్ల భక్తివిశ్వాసాలుకల ఈ సాధకులందరూ ఇక్కడ కలిసిమెలిసి ఉంటున్నారు. కలసిమెలిసి వివిధ రంగాలలో కృషి చేస్తున్నారు. ఇక్కడ వ్యవసాయం, పారిశ్రామిక, సాంస్కృతిక, కళారంగాలలో జరిగే కృషితోపాటు విద్యారంగానికి సంబంధించిన అనేక ప్రయోగాలు జరుగుతున్నాయి. 1921 నుండి మాతృశ్రీ సర్వపోషణ కింద నిర్వహించబడుతోంది. మాతృశ్రీ 1926లో ఈ ఆశ్రమానికి విచ్చేసారు. ఈ ఆశ్రమం మాతృశ్రీ, అరవిందుల ఆదర్శాల, సిద్ధాంతాల ప్రచార కేంద్రంగా రూపొందింది.

ఈ నెల 21వ తేదీ మాతృశ్రీ 90వ జన్మదినోత్సవం శ్రీ అరవింద ఆశ్రమ విశేషాలపై "కమలం-నడక" అనే పేరుతో ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించారు. శ్రీ అరవిందునకు నమస్కారం, మాతృశ్రీకి కమలం చిహ్నాలు.

రేడియో కార్యక్రమంలో ఆశ్రమ వాసులను పరిచయంచేస్తారు. వారి దివ్యానుభూతులకు సంబంధించిన విశేషాలు వివరిస్తారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ సందేశం కూడా ప్రసారం అవుతుంది.

పోలీసు అధికారులపై ఆరోపణల దర్యాప్తు

అంతకుముందు కొందరు పోలీసు అధికారులపై జరుగుతున్న దర్యాప్తు గురించి పత్రికలు ముఖ్యమంత్రిని గుచ్చి గుచ్చి ప్రశ్నించాయి. కేంద్ర వేర పరిశోధకశాఖ ఒకే ఒక పోలీసు అధికారి ఇంటిని సోదాచేసినదని శ్రీ వి. రామారావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ జరిపిన ప్రాథమిక దర్యాప్తు ఫలితంగా ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశామని. వారి కేసులలో వివరాలు కేంద్ర వేర పరిశోధనశాఖ దర్యాప్తు జరగడంలేదని ఆయన చెప్పారు.

ఈ విషయంపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ముఖ్యమంత్రి ఆ అధికారుల పేర్లు చెప్పకుండానే, వారిలో ఒకరు ముగుపటి పదవిలో లేరని చెప్పారు. అక్రమంగా ఆస్తిపాస్తులు సంపాదించడం అనేవి ఆరోపణలని. రాష్ట్ర ప్రభుత్వం కోరిక పై కేంద్ర వేరపరిశోధకశాఖ దర్యాప్తు జరుపుతున్నదని ఆయన చెప్పారు.

ఈ దర్యాప్తుల ఫలితాలు త్వరలోనే తెలుస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు.

భాషాతీర్మానం ఆమోదం

ప్రశ్నోత్తరాల కాలం తరువాత అధికార భాషా తీర్మానాన్ని శాసనసభ ఆమోదించిన రూపంలోనే శాసనమండలి ఆమోదించినది. ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన సవరణలన్నీ మూలవాణి వోటుతో వీగిపోయాయి.

పార్లమెంటు అధికారభాషా తీర్మానము ఆమోదించిన ఫలితంగానే భాషా సమస్యపై వివాదం, ఆందోళన ప్రారంభమైనదని ఈ తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలిపారు.

పార్లమెంటు ఆమోదించిన తీర్మానము హిందీయేతర ప్రజలపై ఆదనపు భారాన్ని మోపుతున్నదని, అందుకే దానిపట్ల వ్యతిరేకత ప్రబలినదని ముఖ్యమంత్రి అన్నారు.

అయితే జాతీయ సమగ్రతను, సమైక్యతకు భంగంకలిగే ఏ చర్యనూ పూనుకోవద్దని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దేశం, మతం, భాషవంటి విషయాలపై సాధ్యమైనంతవరకు తప్పటడుగులు పడకుండా చూసుకోవాలని ఆయన కోరారు.

భాషా సమస్యను సంకుచిత దృక్పథంతో కాకుండా, జాతీయ దృష్టితో పరిశీలించాలని కోరుతూ, త్రిభాషాపథకాన్ని ముఖ్యమంత్రి మరొకసారి సమర్థించారు. ఈ పథకాన్ని హిందీ భాషా రాష్ట్రాలు చిత్తశుద్ధితో అమలు చేస్తే భాషా వివాదానికి పరిష్కారమార్గ సాధనకు మార్గం ఏర్పడుతుందనిఆయన అన్నారు.

ఉద్యోగాలలో సమానప్రాతినిధ్యం

కేంద్ర ప్రభుత్వోద్యోగాలలోనూ, అఖిల భారత స్థాయి ఉద్యోగాలలోనూ అన్ని రాష్ట్రాలకూ సమాన ప్రాతినిధ్యం ఉండవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.

భాషవంటి సున్నితమైన సమస్యపై నిర్ణయం తీసుకొంటున్నప్పుడు పార్లమెంటు మరింత జాగ్రత్తగా వ్యవహరించి ఉండవలసినదని, ఇటువంటి తీర్మానమువల్ల కలిగే సాధకబాధకాలను, హిందీయేతర రాష్ట్రాలపై పడే ఆదనపు భారాన్ని గమనించి ఉండవలసినదని ముఖ్యమంత్రి అన్నారు.

తీవ్రమైన తప్పిదం

అన్ని భారతీయ భాషలను అభివృద్ధి పరచాలని ముఖ్యమంత్రి కోరారు ఈ భాషల అభివృద్ధికి గత 15 ఏళ్ళలోనూ ఏ ప్రయత్నమూ జరగలేదని, ఇదిచాలా తీవ్రమైన తప్పిదమని ఆయన ఒప్పుకొన్నారు. భాషా తీర్మానాన్ని ఆమోదించిన తరువాత పథకంలో బడ్జెట్ పై సాధారణ చర్చ ప్రారంభమైనది.

అమెరికా శాంతిదళ్ సభ్యుల చర్యలపై అనుమానాలు

శ్రీ వి. పి. రాఘవాచారి ఈ చర్చను ప్రారంభించారు. హంగేరియ విద్యావేత్తులరోపహా అన్ని రకాల విద్యావేత్తులలోనూ దినదినం పెరుగుతున్నా నిరుద్యోగస్థితికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన అన్నారు

శ్రీ రాఘవాచారి వివిధ విషయాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అమెరికా శాంతిదళం సభ్యులను దేశంలో స్వేచ్ఛగా తిరుగనివ్వడం ప్రమాదకరితమైనదని ఆయన అన్నారు. వారు పంచసూత్రాలు వారుగాని, గూఢచారులుగాని కావచ్చునని వారి చర్యలను జాగ్రత్తగా కనిపెట్టుతూ ఉండాలని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 16వ తేదీన ప్రభుత్వోద్యోగుల జీతాల చెల్లింపు నిలిపివేయడం చట్ట విరుద్ధం, అనైతికం అని ఆయన అన్నారు. నేడు జి.వోల ఉద్యమం ఆందోళనకు రాజకీయాలతో సంబంధం లేదని ప్రభుత్వోద్యోగులకు కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొనే హక్కు కావాలనడంలో తప్పేమీ లేదని ఆయన అన్నారు.

విద్యామంత్రి తొలగింపునకు విజ్ఞప్తి

కోఠారి కమిషన్ సిఫారుచేసిన వేతనాల స్కేళ్ళను ప్రభుత్వం అమలు చేయకపోవడంవల్ల ఉపాధ్యాయ వర్గానికి తీవ్ర అసంతృప్తి కలిగినదని. విద్యారంగంలో అయోమయస్థితి అరాచక వాతావరణం పెర్పడ్డాయని దీనికి విద్యాశాఖామంత్రే బాధ్యుడని, ఆయనకు పదవినుండి తొలగించాలని శ్రీ రాఘవాచారి కోరారు.

ఆకాశవాణిపట్ల నిరసన

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం తెలుగు కార్యక్రమాలలో రోజుకు 115 నిమిషాలు తగ్గించినందుకు ఆయన నిరసించారు.

తెలంగాణా అభివృద్ధికి కృషి

తెలంగాణా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ, పోచంపాడు ప్రాజెక్టును త్వరితంగా పూర్తిచేయడానికి తెలంగాణా మిగులు నిధులలో కొంతభాగం వినియోగించాలని ఆయన కోరారు.

కేంద్రపై ఖరీపై విమర్శ

పరిశ్రమల సాధన విషయంలో రాష్ట్రపట్ల కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని శ్రీ ఎ. జోసెఫ్ (కాం) విమర్శించారు.

ఈ బడ్జెట్ అతి సేలవమైనదని, నిరుత్సాహకరమైనదని శ్రీ ఎస్. పోమయాజులు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేటు రంగంలోనూ గల పరిశ్రమలలో ఆంధ్రులకుఉద్యోగాలిప్పడంపట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని ఆయన అన్నారు. రిటైంచ్ చేసిన ఇంజనీర్లకు ప్రైవేట్ రంగంలోని పరిశ్రమలలో ఉద్యోగాలు లభించేటట్లు చూడాలని ఆయన కోరారు.

నిజాంకుభూమి అమ్మకంపై నిశిత విమర్శ

విశాఖపట్టణం జిల్లాలోని పదాడ కొండలమీద భూమిని నిజామ్‌కు అమ్మడాన్ని శ్రీ పోమయాజులు విమర్శించారు. ఈ భూభాగం అతి కీలకమైనదని. ఇక్కడిమండి పాకిస్థానవరం యావత్తునూ చూడవచ్చునని. ఇది ప్రైవేటు వ్యక్తులకు అమ్మదగినభూమి కాదని, దిని అమ్మకాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు.

మద్యనిషేధాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. హెచ్. నాగభూషణం కోరారు.

టిబ్యునల్ తీర్పు పట్ల గుజరాత్ అసెంబ్లీ నిరసన

అహ్మదాబాద్, ఫిబ్రవరి 20 (యు.ఎన్.ఐ)

కృష్ణ ట్రిబ్యునల్ తీర్పుపట్ల నిరసన ప్రకటనకు చివ్వాంగాగుజరాత్ అసెంబ్లీ సమావేశాన్ని చేటి సాయంత్రం నిర్ణీత సమయానికి ముందుగా వాయిదా వేసారు.

ప్రతిపక్ష నాయకుని సూచనపై స్పీకర్ తన ప్రత్యేకాధికారాలను వినియోగించి ఆ చర్య గైకొన్నారు.

ట్రిబ్యునల్ తీర్పునిరాకరించాలని ప్రతిపక్షాలతోపాటు పలువురుకాంగ్రెస్ సభ్యులు కూడా కోరారు.

ముందుగా వాగ్వివాదంచేసిన దృష్ట్యా ఆ తీర్పును అంగీకరించాలని లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాదించారు

హర్తాల్

ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకంగా శుక్రవారం, కచ్ జిల్లాలోని ఇతర ప్రాంతాలలోనూ నేడు హర్తాల్ జరిపారు.

అంజలి

రోజూ ఉ: 10.30 ఆట
"పరదేశి"
(కొత్త పిక్చర్)
వాగేశ్వరరావు అంజలి
రేట్లు: రు. 0-60, 1-00, 1-40, 1-80
ఫిబ్రవరి 23 నుండి 26 వరకు
"పెళ్ళినాటి ప్రమాణాలు"

23.2.68 శుక్రవారం మధ్యాహ్నం 12.30కు గొప్ప విడుదల
చిత్రం చివర వరకు తడుపుతూ నవ్వించే హాస్యంలో నిండిన చిత్రం
"ఏజెంట్ 077 ఫ్రమ్ ఓరియంట్ విత్ ఫ్యూరీ"

(టెక్నికలర్ - టెక్నిస్కోప్)
కెన్ క్లార్క్, మార్క్ రోటలి, ఫెర్నాండో సాంచో
జమరుడ్ - హైదరాబాద్
శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు:
మ: 12-30, 3-30, 6-30 9-30

నేడే చూడండి! నేడే చూడండి!
సుభాష్ - గుడిమల్కాపూర్, హైదరాబాద్
రోజూ 2 ఆటలు: 6-15, 9-30
సత్యమేజయం
శాంతారావు, రాజశ్రీ, గుమ్మడి, శోభన్ బాబు, పాణిశ్రీ

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
భార్య
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు దర్శకుడు: తాతినేని రామారావు
అశోక్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్
మ: 2-30, 6-00, 9-30 — మ: 2-15, 6-00, 9-30
కాపీమెంటరీలు పూర్తిగా చెల్లవు

రేపే ఉ: 11.00 గంటలకు గొప్ప విడుదల!



నిర్మాత: సంగీతం: పాటలు: వాగభూషణం, విజయలక్ష్మి, రాజబాబు, శాంతికుమారి, దేవదాసు, పద్మశ్రీ వాగయ్య
దర్శకత్వం: నిర్మాత: సంగీతం:
కె.ఎస్. ప్రకాశరావు ఎస్.ఎస్. లాల్ పాలు
సాగర్ చిత్రాలు లక్ష్మి శ్రీనివాసమహల్
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్ ఖమ్మం
రోజూ 4 ఆటలు: 11.00, 2.30, 6.15, 9.30
— వాణి రిలీజ్ —

ఆకాశవాణి

గురువారం 22-2-1968

హైదరాబాద్ - ఎ

405.4 మీ 740 కిలోహెర్ట్జ్
89.42 మీ 3355 కిలోహెర్ట్జ్
ఉ: 6-30 మంగళ 7-45 వరకు
42.02 మీ 7140 కిలోహెర్ట్జ్
ఉ: 8-00 నుండి 8-30 వరకు
30.86 మీ 9720 కిలోహెర్ట్జ్
మ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-30 నుండి 2-00 వరకు
రా: 5.50 మీ 4800 కిలోహెర్ట్జ్
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-30 వందేమాతరం సుప్రభాతధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-30 సంగీతశిక్షణ విజయవాడ నుండి 8 లే) 7-45 సూక్తిముక్తావళి 7-50 బజారు ధరలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (విజయవాడ నుండి 8 లే) 12-05 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎస్. గోపాలరత్నం గానం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 6-30 బాలవిహార్ 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 అబుల్ కలాం అజాద్ 7-45 రాగం, తానం, పల్లవి (విజయవాడ నుండి 8 లే) 8-50 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ధ్వనిమండి 8 లే 9-30 అబుల్ కలాం అజాద్ 10-00 పి. వరలక్ష్మి 10-30 ఆంగ్లములో వార్తలు 10 35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

388.3 మీ (900 కిలోహెర్ట్జ్)
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రము

సా: 5-55 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ 930 కిలోహెర్ట్జ్
సా: 5-55 నుండి రా: 10 40 వరకు

హైదరాబాద్ - బి

282 మీ 1060 కిలోహెర్ట్జ్
మ: 2-00 ఎఫ్.సి. పవర్: దాదా 2-10 ఉర్దూలో వార్తలు 2-20 డి ఎల్. కృష్ణ: సరోద్ 2-30 ప్రాథమిక పాఠశాలలకు ఉర్దూ 2-50 సుందరగీత్ 3-00 ప్రసార సమాప్తి.
రా: 8-00 పవర్ హిందీ 8-15 చిత్రపథి సే 8-45 మధుర సంగీత్ 9-00 ఫుల్ గీత్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 మౌలానా అబుల్ కలాం అజాద్ 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోహెర్ట్జ్
ఉ: 6-00 వందేమాతరం శుభోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారు ధరలు 1-55 విరామసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 కాలిపెట్: నిలయ విద్వాంసుడు 7-30 సంగీత శిక్షణ (సీనియర్లకు 7-45 రాగ ప్రస్తారం: బిలహరి రాగం: 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.
మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎస్. గోపాలరత్నం గానం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామలక్ష్మి 6-30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం 6-45 మౌలానా అబుల్ కలాం అజాద్ 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటపొలము 7-45 రాగం, తానం, పల్లవి 8-00 ఆంగ్లములో వార్తలు 9-15 ధ్వనిమండి 8 లే 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము 10-00 ఎస్. గోపాలరత్నం: గానం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

నగరంలో నేడు

సాయంత్రం 4 గంటలకు గాంధీ భవన్ లో ఆంధ్రప్రదేశ్ గోపాలకృష్ణయ్య కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం

23-2-68 శుక్రవారం ఉ: 11.30 కు విడుదల
ఇమ్మీకపూర్ సు ఇంతటి ముందు "డాన్సర్" "జంగ్" "లవ్ తమీల" "గా మారుచున్నాడు
ఇప్పుడు ప్రేక్షకుల దార్లింగ్ గా చూడండి
ఇంటర్నేషనల్ ఎంటర్ ప్రైజస్
"లాట్ సాహెబ్"
(ఇమ్మీకపూర్ కలరీ)
మాధవి, రాజ్ నవాత్, అలీబాబాపాత్ర, ప్రేమనాథ్, ఉమాప్రకాశ్, సూరజ్ పటేల్ నటన
దర్శకత్వం: హరీ వాలియా సంగీతం: శంకర్ జైకిషన్
రవి, ప్రకాష్, కృష్ణా — ప్యారడైజ్, కల్పన
హైదరాబాద్ — సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు: మ: 11.30, 3.15, 6.15, 9.30
— శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్ —